TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 81 బుధవారం, ఏప్రిల్ 15, 2026, పేజీలు - 08 వెల : 4/-




# నియోజకవర్గాల పునర్విభజన

## విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది

- దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారు
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన
- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శ



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి( పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూవమర్శించారు.ఓర్వలేకపోతున్నారు.గత ంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేకపోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. తప్పులు సరిదిద్దుతూ పాలన..పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ(+ణాభా) ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

### కేటీఆర్ నీ చెల్లి అడిగే ప్రశ్నలకు

# సమాధానం చెప్పు



**ఖమ్మం జిల్లా, ఏప్రిల్14 :** బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుక ున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలు కూడికలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో మీ చెల్లే చెబుతుందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల ం కార్యక్రమం (మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు.

### ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు

# కుట్రలు చేస్తున్నాయి



ఖమ్మం జిల్లా, ఏప్రిల్14: దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం ఈరోజు (మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు.ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి.నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేద్దాం.కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల

## పునర్విభజన



దేశంలో లోక్‌సభ, శాసనసభ సీట్ల పెంపు, సరిహద్దుల మార్పులు, మహిళా రిజర్వేషన్ల అమలు కోసం కీలకమైన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ జరగనుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ ప్రక్రియను కేంద్రం చేపడుతుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలో ఏర్పాటయ్యే కమిషన్?లో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ లేదా ఎన్నికల కమిషనర్ ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఉంటారు. ఆయా రాష్ట్రాల ఎన్నికల కమిషనర్లు కూడా ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు. పునర్విభజన ప్రక్రియకు సహకరించేందుకు ప్రతి రాష్ట్రం నుంచి ఐదుగురు లోక్‌సభ సభ్యులు, ఐదుగురు శాసనసభ్యులు అసోసియేట్ సభ్యులుగా ఉంటారు. వారికి ఎటువంటి ఓటుహక్కు కానీ నిర్ణయాధికారం కానీ ఉండదు.


# కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కేసీఆర్‌కు తాకట్టు పెట్టారు



**హైదరాబాద్, ఏప్రిల్14 :** మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఎప్పుడూ తక్కువ చేసి చూడలేదని తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానిం చారు. ఆయన మర్యాదను తగ్గించేలా ఎప్పుడూ తాము మాట్లాడలేదని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి గౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించలేదని తెలిపా రు. 2023 ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపు కోసం అంతా కష్టపడ్డామని చెప్పుకొచ్చారు. జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులతో రేవంత్ రెడ్డి (మంగళవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్, జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు నందయ్య, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. జీవన్ రెడ్డి లాంటి వారు పార్టీ వీడినా, తాము కాంగ్రెస్‌లోనే కొనసాగుతామని ముఖ్య నాయకులు స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తామని నేతలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను రెండోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు కలసికట్టుగా పనిచేస్తామని సీఎం రేవంత్ రెడ్డికు నేతలు వివరించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆయనను కరీంనగర్ నుంచి పోటీ చేయాలని సూచించామని అన్నారు. నిజామాబాద్ నుంచి పోటీ చేస్తానని కోరితే పార్టీ టికెట్ ఇచ్చిందని ప్రస్తావించారు. దురదృష్టవశాత్తు జీవన్ రెడ్డి ఓడిపోయారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కూడా జీవన్ రెడ్డి సూచించిన వారికే టికెట్లు ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తులో ఆయనకు, ఆయన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇచ్చినా జీవన్ రెడ్డి వినలేదని అన్నారు. మొండిపట్టుతో జీవన్ రెడ్డి పార్టీ వీడారని తెలిపారు. 40 ఏళ్లు ఆయన కోసం పనిచేసిన కార్యకర్తలను మోసం చేసి దుర్మార్గుడైన కేసీఆర్‌తో జతకట్టారని అన్నారు. జీవన్ రెడ్డి లాంటి వ్యక్తి కేసీఆర్ దగ్గర చేతులు కట్టుకుని నిలబడటం బాధాకరమని చెప్పుకొచ్చారు.

### రేవంత్ వ్యాఖ్యలు అంబేడ్కర్

# ఆశయాలకు వ్యతిరేకం



**ఢిల్లీ, ఏప్రిల్ 14 :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. (మంగళవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు.వారు ఎక్కడి నుంచి పోటీ చేశారు..?బీజేపీ నేత లక్ష్మణ్ వలస పోయారని సీఎం అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడా లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు.హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..? అనేది సీఎం చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు.

### అంబేడ్కర్ కొందరి వాడు కాదు..

# అందరి వాడు



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్‌కు గౌరవం ఇవ్వలేదు.అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటుంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు.మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా..ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు.

### క్వాంటం టెక్నాలజీలో ఏపీ

# చారిత్రాత్మక అడుగు



**అమరావతి, ఏప్రిల్14 :** ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని క్వాంటం నూతన అధ్యాయం ఏపీలో ఆవిష్కృతమైందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భారత్‌లో తొలి క్వాంటం రెఫరెన్సు ఫెసిలిటీని సీఎం చంద్రబాబు (మంగళవారం) ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్, డీఎస్టీ సహా వేర్వేరు క్వాంటం కంపెనీల ప్రతినిధులు, ఐఐటీ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ సహా, మేధా టవర్స్‌లోని 1 క్యూ క్వాంటం ఫెసిలిటీని ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ ద్వారా క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించేలా సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈ రెండు కంప్యూటర్ల ఆవిష్కరణతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రెఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రం ఏపీ అని అభివర్ణించారు. వీటితో క్వాంటం కంప్యూటర్ హార్డ్‌వేర్‌ను పరీక్షించి సర్టిపై చేసే సామర్థ్యాన్ని అమరావతి క్వాంటం వ్యాలీ సమకూర్చుకున్నదని చెప్పుకొచ్చారు. ఈ రెండు చోట్లా మైనస్ 273 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో పనిచేసే క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్‌లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ ఉపకరణాల తయారు చేసే కంపెనీలు, పరిశోధకులు, విద్యార్థులు, నిపుణులకు ఉపయోగపడేలా క్వాంటం టెస్ట్ బెడ్స్ ఉండనున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ అధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ కు నివాళులు







**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 14:**రాజ్యాంగ కర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ (బ్రుస్లీ ) అధ్వర్యంలో కుంగ్ ఫు విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ 1891 లో మధ్యప్రదేశ్ లో జన్మించిన ఈయన తీవ్రమైన సామాజిక వివక్ష ను ఎదుర్కున్నారనీ అయినా విద్యను ఆయుధంగా చేసుకొని ఉన్నత చదువులు చదివి భారతదేశం లోనే విద్యావంతుల్లో ఒకరిగా నిలిచారు. అంతేకాకుండా ఆయన రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని రచించి దేశ పౌరులందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరాభావం కల్పించడం లో కీలకపాత్ర పోషించారు. అందుకే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథం తీసుకెళ్లి రాజ్యాంగ నిర్మాణం లో ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

**సమానత్వానికి పునాది భారత రాజ్యాంగం: ఎస్పీ రోహిత్ రాజు**







**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం, బ్యూరో (మూర్తి)**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని, దేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని, విద్య, ఆర్థిక, నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని, "ఒక వ్యక్తి -- ఒక ఓటు" అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. కుల మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ...విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన దేశం అయినప్పటికీ భారతదేశం ఐక్యంగా నిలబడటానికి ప్రధాన కారణం రాజ్యాంగమని అన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత రాజ్యాంగం చాలా తక్కువ సవరణలతోనే సమర్థవంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు.సమాజంలో మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా కృషి చేయాలని, అంబేద్కర్ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్–అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రహదారుల భద్రతపై ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా అనుసరించడం, మద్యపానం చేసి వాహనం నడపకపోవడం, వేగ నియంత్రణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణ రక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు సామూహికంగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.అనంతరం కలెక్టర్ జడ్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ మద్దెల శివకుమార్, సబ్బారపు మధుసూదన్ రావు, పీక కృష్ణ, కుసపాటి శ్రీనివాస్, కోలపూరి ధర్మరాజు, సలింగటి శ్రీనివాస్, కమిటీ కో–కన్వీనర్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ





**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
రానున్న ఏప్రిల్ ,మే నెలల్లో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉంటాయని వీటి నివారణకై మండలంలోని ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని ప్రతి ఒక్కరు అప్రమత్తతతో వ్యవహరించాలని పినపాక మండల కేంద్రంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయ సిబ్బంది ఈ సందర్భంగా మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ఒక నౌకలో జరిగిన అగ్ని ప్రమాదంలో విధి నిర్వహణలో ఉన్న 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది అసువులు బాసిన కారణంగా వారి జ్ఞాపకార్థం అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో అధికంగా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. కావున ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రభుత్వం తరఫున ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని ఈ వారోత్సవాల ద్వారా ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై చైతన్యం పెంచడం ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు . చిన్న జాగ్రత్తలతో పెద్ద అగ్ని ప్రమాదాల నుంచి కాపాడుకోవచ్చని, గ్రామాల్లోని ప్రజలు తమ గృహాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా, గ్యాస్ లీకేజీని అరికట్టటం వంటి తగు జాగ్రత్తలతో వ్యవహరించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించే అవకాశం ఉందని అన్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే 101 కి చరవాణి ద్వారా సమాచారం అందిస్తే వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది స్పందించి ప్రమాద తీవ్రతను తగ్గించి, ఆస్తి నష్టం ,ప్రాణనష్టం జరగకుండా కాపాడే వీలు ఉంటుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది వెంకటాద్రి, చందు, రామానాయుడు, ఉదయ్ తేజ పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్:ఎమ్మెల్యే కోరం కనకయ్య

**నమస్తేభారత్:టేకులపల్లి,ఏప్రిల్ 14**
రాష్ట్రంలో రేవంతన్న నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు.మంగళవారం టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన 73 మంది లబ్ధిదారులకు ?17,19,000/–విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,అనారోగ్యంతో ఆసుపత్రి పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు.రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ,పేదవాడి కన్నీళ్లు తుడిచే విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేయదని స్పష్టం చేశారు.నేడు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని,నిరుపేదల పక్షాన ఉండి వారిని ఆదుకోవడం గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,సర్పంచులు,యువజన నాయకులు




మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి

**ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇప్పలపల్లి దర్శన్ ఆధ్వర్యంలో**
**?సామాజిక న్యాయమే లక్ష్యంగా అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 14:రంగారెడ్డి షాద్ నగర్** నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల్ కొండన్నగూడ గ్రామంలో ?రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలు సమాజానికి ఎంతో గొప్పవని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించే సమాజ నిర్మాణం కోసం మనమంతా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చూపిన స్ఫూర్తితోనే ముందుకు సాగాలని, ఆయన మార్గం ఎల్లప్పుడూ సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండన్న గూడా సర్పంచ్ అనురాధ సురేష్ గౌడ్ ఉపసర్పంచ్ చేగుటి నర్సింహులుపంచాయతీ కార్యదర్శి నాగమణి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్ వార్డు మెంబర్లు మాజీ వార్డ్ మెంబర్లు అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చుకున్న యువకులు గ్రామస్తులు జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనని స్మరించుకొని అంబేద్కర్ జయంతిని విజయవంతం చేశారు.


# మల్లెల మడుగులో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మూర్తి**
అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ పెద్దలు స్వర్గం

# మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నివాళులు మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు





**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం, బ్యూరో (మూర్తి)**
భారత రాజ్యాంగ శిల్పి, దళితుల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు మా వినమ్ర నివాళులు అర్పించారు. డాక్టర్ అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడి, వారికి విద్య, ఉపాధి, సామాజిక గౌరవం కల్పించేందుకు రాజ్యాంగంలో బలమైన హామీలు అందించారు. ఆయన చూపిన దారిలో నడవడం ప్రతి భారతీయుడి బాధ్యతన్నారు.ఈ సందర్భంగా మాదిగ జేఏసీ తరఫున రాష్ట్ర ప్రజలకు పిలుపు ఇచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలో పెట్టాలని కోరినారు.అంబేద్కర్ కలల సమాజం నిర్మాణం కోసం మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుంకన్నపల్లి నాగరాజు, కన్నెగంటి వేణు, పుడుతూరి విక్రమ్, బోయిల్ల రాజు, శ్రీరామ్ మూర్తి, రవి, సందీప్, మధు, ప్రశాంత్, సిద్దెల కృష్ణ, లింగంపల్లి రమేష్, రావులపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ అనిల్ కుమార్, ప్రవీణ్, మధు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగిస్తాం, సర్పంచ్ ఆర్. నర్సిములు





**నమస్తే భారత్ / ఉట్కూర్ మండలం**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఇవే మా కన్న నివాళు లు ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ ఆర్. నర్సిములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ని నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ.సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలతో భారత రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ గారు భారత ప్రజాస్వామ్యానికి అజరామరమైన పునాది వేశారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమైనది. ఆయన చూపిన మార్గం ఈరోజు కూడా సమాజానికి దిశానిర్దేశం చేస్తోంది.
అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి. బోధించు,సమీకరించు, పోరాడు అనే ఆయన పిలుపు సమాజంలో చైతన్యాన్ని కలిగించింది. సమాన అవకాశాలు, సామాజిక న్యాయం సాధించడంలో ఆయన సిద్ధాంతాలు మనకు మార్గదర్శకం.ఈ సందర్భంగా అంబేద్కర్ గారి ఆశయాలను మనందరం ఆచరణలో పెట్టాలని, సమానత్వం కలిగిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిస్తున్నాను. ప్రతి పౌరుడు ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమగ్ర అభివృద్ధి సాధించాలి.చెప్పారు. ఈ కార్యక్రమంనికి ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై చేస్తున్న దాడినీ తిప్పి కొట్టాలి

**కెవిపిఎస్, సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి**

**-కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**




**నమస్తే భారత్ :-మరిపెడ**
2014 లో అధికారంలో కూర్చున్న బిజెపి ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య భారత రాజ్యాంగంపై దాడి చేస్తుందని ఈ దాడిని ఈ దేశ పౌరులు తిప్పి కొట్టాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత న్యాయవాది, బడుగు జీవుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా సిఐటియు జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య, నందిపాటి వెంకన్న తో కలిసి లచ్చయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వార్డు సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ, మాజీ సభ్యురాలు జిన్న మాధవి, కెవిపిఎస్ నాయకులు జిల్లా ఎల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ సిపిఐ పార్టీ ఆధ్వర్యం

**- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను**




**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో భారత రాజ్యాంగ.నిర్మాత,.మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత.ఘనంగా.నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు, ఆయన.సేవలను.స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల కోసం, సామాజిక న్యాయం కోసం, సమాన హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహోన్నత నాయకుడు అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అమూల్యమని, ప్రతి పౌరుడి హక్కులను రక్షించే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. నేటి పరిస్థితుల్లో అంబేద్కర్ ఆలోచనలు మరింత ప్రాసంగికమయ్యాయని, యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా దేశంలో సామాజిక అసమానతలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో, అంబేద్కర్ మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణం కోసం అందరూ కట్టుబడి పని చేయాలని కోరారు. కార్మికులు, రైతులు, పేద ప్రజల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు యంజమూరి కమలాకర్ కొండ వెంకన్న , రమేష్, సురేష్, కొండ సుభద్ర, లచ్చుమ్మ, రితీష్, ప్రేరణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.

**పాల్గొన్న ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.**
**నూతన విగ్రహ ఏర్పాటుకు హామీ.**









**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ .:**
ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అరికెళ్ల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మరియు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే పట్టణంలో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ దొర, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు మెంబర్లు చెంచు చిన్న సుబ్బారావు, నిట్ట రాజు, అశోక్ ఐక్యవేదిక ప్రతినిధులు పాల్గొన్నారు. ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఐక్యతతోనే సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో నాయకులు ఈటే రాజేశ్వరరావు, మునాఫ్, గురజాల వెంకటేశ్వర్లు, ముర్ల రమేష్, ముద్దా పిచ్చయ్య, బొలిశెట్టి రంగారావు, భీమపాక పెదరాజు, చాట్ల రవికుమార్,తోకల దుర్గాప్రసాద్, దాసరి శేఖర్, తెల్లం రమణయ్య, తంబళ్ల వెంకటేశ్వరరావు, కల్లూరి జయ బాబు, కోటా కిషోర్ మహారాజ్, రవ్వ బద్రమ్మ, పొడుతూరి ప్రేమ్ సాయి, కుంజ శ్రీను, బాల నర్సారెడ్డి, ఈమంది నాగేశ్వరరావు, జిందా, లకావత్ వెంకటేశ్వర్లు,ఇసంపల్లి ముత్యం, అడ్వకేట్స్ పడిసిరి శ్రీనివాసరావు, పేరాల నాగరాజు,అంబేద్కర్, ఏర్పుల వెంకన్న, కొప్పుల వెంకట్ మహారాజ్, వలదాసు వెంకట నరసమ్మ, వేల్పుల సూర్య వాణి, గుండె సుహాసిని, పందాల సరిత,అడబాల వెంకటేశ్వర్లు, రత్నం రమాకాంత్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మేధావులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షకుడు, ప్రపంచ మేధావి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**- అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం**
**- షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్**
**- హాజరైన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**
**- అంబేద్కర్ జయంతి సందర్భంగా యువ నేత జాంగారి రవి ఆధ్వర్యంలో ఘన నివాళి**
**- హాజరైన ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు,దళిత, గిరిజన, బిసి, ప్రజా సంఘాలు, జేఏసీ నేతలు, ఎంఆర్పిఎస్ , టిఎంఆర్పిఎస్, ఉద్యమ కారులు**









**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్14:** భారతదేశ రాజ్యాంగ నిర్మాత, సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల నిర్ణేత, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, గొప్ప సంఘసంస్కర్త, ప్రపంచ మేధావి, న్యాయశాస్త్ర కోవిదుడు అణగారిన వర్గాల ఆరాధ్య దైవం, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తూచా తప్పకుండా కొనసాగిస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ అన్నారు. 135 వ జయంతి సందర్భంగా షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు జాం గారి రవి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే ఘనంగా నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు,
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ గారి రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. ప్రదాత.. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తుంది అని తెలిపారు,
డాక్టర్ అంబేద్కర్ గారి పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు
బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని అన్నారు.ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని
ఆయన రాసిన రాజ్యం గం దేశంలోని అందరికి హక్కులు కల్పించి భారత దేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన ఘనత ఆయనది అని ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ పేర్కొన్నారు
టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు , షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ దళిత గిరిజనుల కోసం జీవితాంతం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులను చేయడమే అసలైన నివాళి అని, అంబేద్కర్ దేశ కుల, మత స్తితి గతుల్ని మార్చి భవిష్యత్ కు బాటల్ని వేశారు అని అన్నారు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారని బక్కని అన్నారులిషాద్ నగర్ కాంగ్రెస్ దళిత నాయకుడులిజాంగారి రవి మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు,
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ గారి రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని జాం గారి రవి అన్నారు ,మనుస్మృతి ఆచారాలను సమాధి చేసిన ఘనత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారికే దక్కుతుంద
జాంగారి రవి తెలిపారు,అంబేద్కర్ సాగించిన విద్యా ప్రయాణం నేటి యువతకు మార్గదర్శకమన్నారు.
తోటి విద్యార్థులతో క్లాస్ రూమ్ లో కూర్చునే అవకాశం లేక, వీధిదీపాల కింద చదువు కొనసాగించిన అంబేద్కర్ గారు న్యూయార్క్‌లో ఎంఏ, పీహెచ్‌డీ పూర్తిచేశారంటే ఆయన సంకల్పం ఎంత గొప్పదై ఉంటుందో మనమంతా తెలుసుకోవాలని జాం గారి రవి తెలిపారుఈకార్యక్రమంలో,మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ ,కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘు నాయక్,పట్టణ సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి, గంగన్న గూడ దామోదర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువ నేత , కేకే కన్స్ట్రక్షన్ అధినేత కేకే కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నేతలు, పంచాయతీ రాజ్ చాంబర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బాధేపల్లి సిద్దార్థ, కాంగ్రెస్ యువ నేత జాంగారి రవి, కాంగ్రెస్ గిరిజన నేత శ్రీను నాయక్, నేతలు దంగు శ్రీనివాస్ యాదవ్ , జమల్ పూర్ చందూలాల్,సోలీపుర్ శ్రీశైలం గౌడ్, బాలు నాయక్, నెహ్రూ నాయక్,మధవులు యాదవ్,సర్పంచు చందు నాయక్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, ఎం ఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోల్లా నర్సిం హ్మా, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగాపగ అనిల్ కుమార్ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగి సాయిలు,గణేష్ నాయక్, రాజు నాయక్, టి ఎం ఆర్పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగాపగా జంగయ్య,మండల ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, యువ నాయకుడు గుట్ట రాజు, మార్గం రాజేష్, షాద్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్స్ పెంటయ్య, దిలీప్ కుమార్,మురళి మోహన్ ,రాజు నాయక్, బచ్చలి నరేష్, ముబారక్,
జేఏసీ నేతలు ఎం జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పి శెట్టి కర్ణకర్ ,నక్క బాలరాజు యాదవ్,నర్సింహులు, గొర్ల రాము,కృష్ణయ్య, సురేష్ కుమార్ ,రవీంద్రనాథ్,
మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భేరి లింగం,సీనియర్ సిటిజన్ టౌన్ అధ్యక్షుడు ఎర్ర నర్సింహులు, క్రాంతి కుమార్ , ఎంఆర్వో వెంకటేష్ ప్రసాద్,కత్తి చంద్రశేఖర్ అప్పా, మేకల వెంకటేష్ , తంగెడ్ పల్లి శంకర్, గడ్డమిధీ రమేష్, గడ్డం శ్రీనివాస్ , గొర్ల రాము నర్సింహులు, బుచ్చన్న, అర్జున్ కుమార్,జంగయ్య, బిష్వ కృష్ణయ్య,అశోక్,
గడ్డం జంగయ్య,యువసత్త అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్,సిందం విటలయ్య, రాములు, శ్రీను నాయక్, కావాలి యాదయ్య,అంజయ్య, దాసరి అనంతయ్య, రమేష్, దుస్కల్ రాజు,శివారెడ్డి సునీల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**మానవ హక్కుల అవగాహన సదస్సు నేషనల్ హ్యూమన్ రైట్స్ - ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్ఆధ్వర్యంలో**

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
ములుగు జిల్లా మేడారంలో జిల్లా అధ్యక్షుడు జి.లక్ష్మణమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా మేడారం గ్రామ సర్పంచ్ పీరీల భారతి–వెంకన్న రీజనల్ ఇన్చార్జి పాయం జయబాబు దొర, కిషోర్ పాసి మరియు ముఖ్య అతిథిగా సంస్థ జాతీయ చైర్మన్ ఆనంతుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సంద్భంగా జాతీయ చైర్మన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సంద్భంగా ఈ మానవ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించడం శుభపరిణామం అని తెలిపారు. రాజ్యాంగంలో పేద, దళిత,మధ్యతరగతి ప్రజల అభ్యున్నతికి ప్రాథమిక హక్కులను పొందుపరిచిన గొప్ప మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి అని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగాన్ని పాట్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. అట్లాగే ప్రభుత్వ



అధికారులే మానవ హక్కుల అవగాన తరగతులు నిర్వహించాలని కోరారు ఇలా చేయడం వల్ల ప్రతీ ఒక్కరూ వారి హక్కులను తెలుసుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధనకార్యదర్శి కేశవరావు, ఉపాధ్యక్షులు అట్టం కృష్ణ, మహిళా కార్యదర్శి కోర్గట్ల సరిత, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పాసి కిషోర్, ఆలెం శర్మ రావు, గొగ్గల నారాయణ, అలకుంట వనిత– కృష్ణ , పి. వెంకన్న, నాలి సావిత్రి, సమ్మక్క పూజారి సిద్దబోయిన లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**



**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహనీయుడికి.ఘన.నివాళులు.అర్పించారు .అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలే నేటి ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించాయని తెలిపారు.కార్యక్రమంలో.వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి.కౌన్సిలర్లుమెరుగు రాము, జాటోతు సురేష్,గంట్ల గౌతమ్ రెడ్డి, గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి, గుగులోత్ నీలా లచ్చిరామ్, కాంతమ్మ కరణ్ సింగ్, తిరుపతి, జియో రమేష్, పానుగోతు రాములు, బేబీ రాణి, పార్వతి యుగంధర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు. పానుబోతు రాంలాల్.గంధసిరి అంబరీష అలువాల ఉపేందర్ ప్రజాపతి షేక్ తాజుద్దీన్.షేక్ అజీజ్.మహమ్మద్ అప్సర్.బాషిపంగు రవికాంత్,దేవరశెట్టి లక్ష్మీనారాయణ,ఇద్దయ్య,మాజీ కౌన్సిలర్ పరశురామ్. అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు రంజిత్.గంట్ల రంగారెడ్డి.గుండగాని బాబురావు.మున్సిపల్ కమిషనర్ విజయానంద్.తదితరులు పాల్గొన్నారు.

## యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**నమస్తే భారత్ :**భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మేర యువ భారత్ వరంగల్, తెలంగాణ వారి సహకారంతో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యతపై యువతకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

**నమస్తేభారత్:టేకులపల్లి,ఏప్రిల్ 14**
భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు టేకులపల్లి మండల కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో లక్కనేని సురేందర్,దాల్సింగ్,మరియు,సర్పంచ్ లు బోడ బాలు నాయక్,లకావత్ నాకా నాయక్,రామా నాయక్,చీమల సత్యనారాయణ పాల్గొని వేడుకలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్.సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలకు విద్య,సమానత్వం మరియు సామాజిక న్యాయం చేకూరాలని ఆయన నిరంతరం తపించారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో నడవాలని,కులమతాలకు అతీతంగా సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని"వారు పిలుపునిచ్చారు.ముఖ్యంగా యువత అంబేద్కర్ జీవిత చరిత్రను చదివి,ఆయన పట్టుదలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు



మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానుచర్ల గ్రామంలో గ్రామీణ ఉపాధి కూలీలతో, మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను జరుపుతున్నామని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, గుండగాని మధుసూదన్ లూ తెలిపారు, అంబేద్కర్ అనగారిగిన వర్గాల అభివృద్ధికి అనేక ఉద్యమాలు నిర్మించి వాళ్ళ హక్కుల.కోసం.ఉద్యమించారన్నారు, అంబేద్కర్ అనేక సార్లు కుల వివక్షకు గురయ్యారన్నారు, అయినా ఎన్నో డిగ్రీలు పూర్తి చేసి, న్యాయ శాఖ మంత్రిగా కూడా పనిచేశారన్నారు, సమాజంలో ఎన్నో రుగ్మతలను రూపుమాపారు అన్నారు, ఇక భవిష్యత్తులో అంబేద్కర్ నీ ఆశయంగా.తీసుకొని.రాష్ట్రంలోనూ ఉన్న యువతీ యువకులు దేశ అభివృద్ధిలో పాల్పంచుకోవాలని పునరుద్ఘాటించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, సురేష్, రైతు సంగం మండల్ నాయకులు నలబోలు లక్ష్మారెడ్డి, పాదుల సైదిరెడ్డి, కాంతమ్మ, లక్ష్మి, జయమ్మ, కనకమ్మ, వనసము శెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- ముషీరాబాద్ నియోజకవర్గం లో అంగరంగ వైభవంగా జరిగాయి**
**నియోజకవర్గ బిజెపి నాయకులు ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు**

**నమస్తే భారత్ :-హైదరాబాద్**
భారత రాజ్యాంగ నిర్మాత, మహా మనీషి డాక్టర్ బాబాసాహెబ్ భీమరావు అంబేద్కర్ 135.వ జయంతి వేళలో బండ బైసమ్మ నగర్ లో స్థానిక నాయకులు వెంకటస్వామి ఆధ్వర్యంలో చిత్రపటానికి నివాళులు అర్పించాము మరియు ఇందిరా పార్క్ చౌరస్తా దగ్గర బీజేపీ సీనియర్ నాయకులు వెంకటేష్ ఏర్పాటు చేసిన చిత్రపటాలకు నివాళులర్పించడం జరిగింది మరియు కవాడిగూడ డివిజన్ ఉన్ని కోట దగ్గర డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో జిల్లా నాయకులు తోలుపునూరి రమేష్ గౌడ్, సిరిమల్లె ప్రేమ్ కుమార్ కలిసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ నాయకుడు తోలుపునూరి రమేష్ గౌడ్, "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



గొప్ప సంస్కృతికారుడు, అసాధారణ నాయకుడు, అత్యంత విద్వాంసుడు. బడుగు వర్గాల ఆశాజ్యోతి, సమాజ సంస్కరణకు.మార్గదర్శకులవారు. ఆయన జీవితం మాకు ఎల్లప్పుడూ ప్రేరణ" అని ప్రశంసించారు. ఆయన మాటలు సభ్యులందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు వెంకటస్వామి మరియు,బండ మైసమ్మ బస్తీ నాయకులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలు, భారత రాజ్యాంగ రూపకర్తగా ఆయన సేవలను గుర్తుచేసుకుని అందరూ ఐక్యంగా నివాళులర్పించారు. ఈ జయంతి కార్యక్రమం బడుగు వర్గాల ఉద్ధరణ, సామాజిక న్యాయం అంటేనే అంబేద్కర్ గారని మరోసారి గుర్తు చేసింది.తెలంగాణ రాష్ట్రీ లో నగరంలో అంబేద్కర్ ఆదర్శాలు మరింత బలపడి, స్థానిక సమాజంలో సానుకూల ప్రభావం చూపనుందని నాయకులు అన్నారు.

## అకస్మాత్తుగా చెలరేగిన మంటల.అగ్నిమాపక సిబ్బంది చొరవతో పరిస్థితి అదుపులో



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తండ ధర్మారం గ్రామ పరిధిలోని వరి పొలాల్లో మంగళవారం అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం సంభవించడం స్థానికంగా కలకలం రేపింది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు వేగంగా వ్యాపిస్తూ పొలాలను ఆవరించడంతో రైతులు భయాందోళనలకు గురయ్యారు. క్షణాల్లోనే పరిస్థితి విషమించవచ్చనే ఆందోళన నెలకొంది.అయితే సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది అత్యంత వేగంగా స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సాహసోపేతంగా మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వారి సమయోచిత చర్యలు, అప్రమత్తతతో భారీ నష్టం నుండి పంటలను కాపాడడం జరిగినది. దీంతో గ్రామంలోని రైతులు కొంత ఊపిరి పీల్చుకున్నారు.ఈ సంఘటన రైతులకు గట్టి హెచ్చరికగా నిలిచింది. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ఎంతటి ప్రమాదానికి దారితీస్తుందో ఈ ఘటన మరోసారి స్పష్టంగా తెలియజేసింది. రైతుల జీవనాధారమైన పంటలు ప్రమాదంలో పడిన నేపథ్యంలో బాధిత రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ క్లిష్ట సమయంలో వెంటనే స్పందించి పొలాలను రక్షించిన అగ్నిమాపక సిబ్బందికి తండ ధర్మారం గ్రామ రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంటలను అదుపులోకి తీసుకురావడంలో ముందుండి సహకరించిన జి. ఆకు, జి. చందు, జి. పవన్ కళ్యాణ్, జి. రాందాస్, జి. బులాయి, బి. సోనియా, జి. టాకు తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## లక్ష్మ తండ గ్రామపంచాయతీలో ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

**- లక్ష్మ తండా సర్పంచ్ బానోతు కర్ణ నాయక్**

**నమస్తే భారత్ :- మరిపెడ**
స్త్రీ కి సమాన అవకాశాలు ఇవ్వడం అంటే సమాజానికి భవిష్యత్తు ఇవ్వడం అని నమ్మిన సిద్ధాంతకర్త" డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్: సర్పంచ్ బానోతు కర్ణ నాయక్.మంగళవారం లక్ష్మతండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ బానోతు కర్ణ నాయక్.మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో అంటరానితనం, కుల నిర్మూలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు స్వేచ్ఛ వాయువును పీల్చుకోవడానికి కారణమైన బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క త్యాగాలను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.బలహీనవర్గాలకు



రాజ్యాంగ చొక్కా తొడిగిన మహనీయులు, దేశ సమగ్రతకు ఉక్కు పిడికిలి బిగించిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పెద్దలు,ప్రజా ప్రతినిధులు, యూత్ సభ్యులుతదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో మండుతున్న ఎండలు.. పలుచోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండు తున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. దాంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జంకు తున్నారు. రాష్ట్రంలో వివిధ చోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలు మండుతుండటంతో ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌తోపాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో.. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొన్నది. గురువారం నుంచి ఎండలు మరింత తారెత్తించే అవకాశమున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటలవరకు బయటకు రావద్దని సూచించింది.

## ఇష్టపడి చదివాడు.. కష్టపడి ఎదిగాడు.. అంబేద్కర్ ఓ స్ఫూర్తి


**హైదరాబాద్:** డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ మధ్యప్రదేశ్‌లోని మోవో కాంటోన్మెంట్‌లో 1891, ఏప్రిల్ 14వ తేదీన జన్మించారు. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఆయన తన ప్రైమరీ స్కూల్ విద్యను పూర్తి చేశారు. బాంబేలోని ఎల్ఫిన్‌స్టోన్ హైస్కూల్‌లో సెకండరీ విద్యను అభ్యసించారు. దేశంలో వివక్ష తీవ్ర స్థాయిలో ఉన్న దశలో ఆయన విద్యను అభ్యసించడం గమనార్హం. షెడ్యూల్ కులాల వర్గ ప్రజలను అప్పట్లో అంటరానివారిగా చూసేవారు. అలాంటి పరిస్థితుల్లో అంబేద్కర్ చదువు పట్ల తన శ్రద్ధను వదులుకోలేదు. సమాజం కఠినంగా ఉన్నా.. అంతకన్న రెట్టింపు దీక్షతో స్కూలింగ్ పూర్తి చేశాడు. స్కూల్‌లో ఉన్న కామన్ వాటర్ ట్యాప్ వద్ద నీళ్లను తాగనివ్వలేదన్న విషయాన్ని ఆయన తన ఆటోబయోగ్రఫీ 'వెయిటింగ్ ఫర్ ఎ వీసా'లో రాశారు. 1912లో బాంబే యూనివర్సిటీ నుంచి అంబేద్కర్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో ఆయన బీఏ చేశారు. కాలేజీలో పర్ఫార్మెన్స్ చూసి 1913లో ఆయనకు సయ్యాజిరావు గైక్వాడ్ స్కాలర్‌షిప్‌ను అందజేశారు. అమెరికాలోని న్యూయార్క్‌లో ఉన్న కొలంబియా యూనివర్సిటీలో ఎంఏ, పీహెచ్‌డీ చదువుకునేందుకు బరోడా రాష్ట్ర మహారాజు కూడా ఆయన స్కాలర్‌షిప్ అందజేశారు. ద అడ్మినిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్ ఆఫ్ ద ఈస్ట్ ఇండియా కంపెనీ థీసిస్ టైటిల్‌తో ఆయన 1916లో మాస్టర్స్ పూర్తి చేశారు. ద ఎవల్యూషన్ ఆఫ్ ప్రావిన్షియల్ ఫైనాన్స్ ఇన్ ఇండియా: ఎ స్టేడీ ఇన్ ద ప్రావిన్షియల్ డీసెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ అన్న టైటిల్‌తో ఆయన పీహెచ్‌డీ థీసిస్ రాశారు.



కొలంబియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేశాక, అంబేద్కర్ లండన్‌కు వెళ్లారు. అక్కడ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో రిజిస్టర్ చేసుకున్నారు. ఆర్థికశాస్త్రాన్ని చదివేందుకు ఆయన రిజిస్టర్ చేశారు. ఇక గ్రేస్ ఇన్‌లో ఆయన న్యాయ విద్య అభ్యసించేందుకు ఎన్‌రోల్ చేసుకున్నారు. అయితే డబ్బు సరిపోకపోవడం వల్ల ఆయన 1917లో ఇండియాకు తిరిగి వచ్చారు. 1918లో ముంబైలోని సిడెనం కాలేజీలో పొలిటికల్ ఎకానమీ ప్రొఫెసర్‌గా విధుల్లో చేరారు. కాలేజీలో ప్రొఫెసర్‌గా చేస్తున్న సమయంలోనే యువత ఓటు హక్కు గురించి సౌత్‌బరో కమిటీకి ఆయన ఓ స్టేట్మెంట్ అందజేశారు. 1920లో అంబేద్కర్ మళ్లీ లండన్ వెళ్లారు. కొల్హాపూర్‌లోని ఛాత్రపతి సాహూజీ మహారాజ్ నుంచి ఆర్థిక సాయం పొందారు. వారితో పాటు ఓ మిత్రుడు తీసుకున్న పర్సనల్ లోన్, ఇండియాలో పనిచేసిన డబ్బులతో ఆయన లండన్‌కు వెళ్లారు. విద్యను సంపూర్ణంగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ఆయన లండన్‌కు వెళ్లాల్సి వచ్చింది. 1922లో ఆయనకు బార్ నుంచి పిలుపు వచ్చింది. ఆ తర్వాత ఆయన బారిస్టర్ అయ్యారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎంఎస్సీ, డీఎస్సీ పూర్తి చేశారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం: పద్మా దేవేందర్ రెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ,ఏప్రిల్ 14 :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు. దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ సచివాలయానికి ఆయన



పేరు పెట్టడంతో పాటు, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాలతో నవ సమాజ నిర్మాణానికి కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి.కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, న్యాయవాది జీవన్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు దీపక్ కుమార్,సంధ్య మాయ.

## నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్




**నాగర్ కర్నూల్:** నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గ దర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంగూరు మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-×ం పంచాయతీ కార్యదర్శి పి.కిషన్, కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-పంచాయతీ కార్యదర్శి పి. అర్జునయ్య, అలాగే కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-××× పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రేమచంద్‌లను విధుల నుండి సస్పెండ్ సస్పెండ్ చేశారు. అదేవిధంగా పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన కారణంగా వంగూరు, కొల్లాపూర్ మండలాల పంచాయతీ అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## పోలీస్ వాహనం ఢీకొనడంతో ఏఎస్ఐ మృతి.. కావాలనే వాహనంతో గుద్దిచంపారని కుటుంబం ఆరోపణ



**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లాలో పోలీస్ వాహనం ఢీకొని విధి నిర్వహణలో ఉన్న ఓ ఏఎస్ఐ మరణించారు. మానూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మానూర్ పోలీ స్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న గోవింద్ నాయక్ విధి నిర్వహణలో ఉన్న సమయంలో హోంగార్డు రామారావు నడుపుతున్న పోలీసు వాహనం అదుపుతప్పి ఆయనను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో ఆయనకు తీవ్రంగా గాయపడ్డారు. తోటి సిబ్బంది వెంటనే ఆయనను నారాయణఖేడ్‌లోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆయన మృతిచెందారు. అయితే ఈ ఘటనపై మృతుని కుటుంబ సభ్యులు సంచలన ఆరోపణలు చేశారు. ఇది ప్రమాదవశాత్తు జరిగింది కాదని, పాత కక్షల నేపథ్యంలో హోంగార్డు రామారావును కావాలనే వాహనంతో ఢీకొట్టి హత్య చేశారని వారు ఆరోపిస్తున్నారు. కాగా ప్రమాదం జరిగిన వెంటనే పరారయ్యాడు.

## సమ్మర్ లో ఈ హిల్ స్టేషన్ కు వెళ్తే.. మళ్లీ తిరిగి రావాలనిపించదు..

**హైదరాబాద్:** కొన్ని పర్యటక ప్రాంతాలు మాటల్లో చెప్పలేనంత సౌందర్యంగా ఉంటాయి. అక్కడకు వెళ్తే మళ్లీ తిరిగి రావాలనిపించదు. అంత అద్భుతంగా అక్కడి ప్రకృతి మనల్ని కట్టిపడేస్తుంది. కర్ణాటకలోని కూర్గ్ ప్రాంతం కూడా ఆ కోవకు చెందినదే. ఇక్కడి కాఫీ తోటలు, దట్టమైన అడవులు, పొగమంచుతో కప్పబడిన కొండలు అబ్బో ఒక్కటేమిటి చాలా పర్యటక ప్రదేశాలకు కూర్గ్ నిలయం. ముఖ్యంగా ఈ హిల్ స్టేషన్ కు సమ్మర్ లో వెళ్లేందుకు టూరిస్టులు ఆసక్తి చూపిస్తుంటారు. అయితే కూర్గ్ అందాలను తనివితీరా చూసేందుకు రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ప్రత్యేకమైన ప్యాకేజీని అందు బాటులోకి తీసుకొచ్చింది. తక్కువ ధరకే ఈ హిల్ స్టేషన్ ను సందర్శించే అవకాశం ఉంది. ఇక హైదరాబాద్ నుంచి



కూర్గ్ కు తక్కువ ధరకే వెళ్లేందుకు రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ప్రత్యేకమైన ప్యాకేజీని తీసుకొచ్చింది. ఈ ప్రత్యేకమైన టూర్ మొత్తం 4 రాత్రులు, 5 రోజులుగా ఉంటుంది. ఈ ప్యాకేజీలో భాగంగా బేలూర్, కూర్గ్, హళేబీడు, మైసూర్ ప్రాంతాలను కూడా చుట్టేయొచ్చు. ఇక టూర్ విషయానికి వస్తే మొదటి రోజు హైదరాబాద్ నుంచి బెంగళూరుకు విమానం 6 గంటల 45 నిమిషాలకు స్టార్ట్ అవుతుంది. బెంగళూరు ఎయిర్ పోర్టుకు చేరుకున్నాక అక్కడినుంచి మైసూరుకు వెళ్తారు. మైసూర్ లోని ప్యాలెస్, బృందావన్ గార్డెన్స్ ను వీక్షిస్తారు. రెండోరోజు శ్రీరంగపట్నం ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత చెలువ నారాయణ స్వామి ఆలయానికి చేరుకుంటారు. అక్కడే ఉన్న సోమనాథపుర, తలకాడు టెంపుల్స్ ను సందర్శించిన తర్వాత రాత్రికి తిరిగి మైసూర్ చేరుకుంటారు. అలా రాత్రికి మైసూర్ లోనే బస చేస్తారు. ఇక మూడోరోజు హోటల్ లో బ్రేక్ ఫాస్ట్ తర్వాత కూర్గ్ కు చేరుకుంటారు. అక్కడే ఉన్న టిబెటన్ మోనాస్టరీ, నిసర్గధామాను సందర్శిస్తారు. నాలుగోరోజు నకిలేష్ పూర్, బేలూరు ప్రాంతాలను సందర్శిస్తారు. అదే రోజు బెంగళూరుకు వచ్చి చేరుకుంటారు.

# ఉద్యోగం పోవడంతో సెంట్రింగ్ కూలీగా మారిన ప్రభుత్వ టీచర్..

**జగిత్యాల :** ఓ వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగం కోల్పోయి సెంట్రింగ్ కూలీగా మారిన ఘటన జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లాకు చెందిన లక్ష్మీరాజం 2012లో వీఆర్ఏగా ప్రభుత్వ సర్వీసులో చేరి 11 ఏళ్లపాటు పనిచేశారు. ఆ తర్వాత వార్డ్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందారు. ఉద్యోగం చేస్తూనే డీఎస్సీ రాసిన రాజంకు మంచి ర్యాంకు వచ్చింది. దాంతో మున్సిపల్ ఉద్యోగానికి రాజీనామా చేసి.. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరారు. అయితే సాంకేతిక కారణాలతో అధికారులు ఉద్యోగం నుంచి తొలగించడంతో.. ప్రస్తుతం ఆయన బతుకుదెరువు కోసం సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నారు. ఇంతకూ ఏం జరిగిందంటే.. 2024 అక్టోబర్ 5న డీఎస్సీ ఉద్యోగం కోసం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరిగింది. అయితే అప్పటికి లక్ష్మీరాజం 'రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (=జ×)' సర్టిఫికెట్ గడువు ముగిసింది. దాంతో ఆయన సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో అప్పటికే రెన్యువల్ కోసం దరఖాస్తు చేసిన పత్రాలను చూపించారు. అక్టోబర్ 7న ఢిల్లీలో సర్టిఫికెట్‌ను రెన్యువల్ చేయించుకుని సమర్పించారు. ఆ తర్వాత ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియామక పత్రం అందుకుని అక్టోబర్ 16న విధుల్లో చేరారు. దాదాపుగా 8 నెలలపాటు ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ఆ తర్వాత అధికారులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీ నాటికి లక్ష్మీరాజం ఆర్‌సీఐ



సర్టిఫికెట్ రెన్యువల్ కాలేదన్న సాంకేతిక కారణాన్ని ఆయనను ఉద్యోగం నుంచి తొలగించారు. దాంతో తీవ్ర ఆవేదనకు గురైన లక్ష్మీరాజం హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు 'స్టేటస్ కో' ఉత్తర్వులు జారీచేసింది. కానీ ప్రస్తుతం ఏ ఉపాధీ లేకపోవడంతో.. లక్ష్మీరాజం సెంట్రింగ్ కూలీగా జీవనం గడుపుతున్నారు. ఈ క్రమంలో సోమవారం ఆయన జగిత్యాల ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి, తనకు న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు. దీనిపై జిల్లా విద్యాధికారి (డీఈఓ) రాము స్పందిస్తూ.. సర్టిఫికెట్ వెరిఫికేషన్ రోజు నాటికి ఆర్సీఐ సర్టిఫికెట్ రెన్యువల్ కాలేదని ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి ఉన్నతాధికారుల ఆదేశాలతోనే చర్యలు తీసుకున్నామని చెప్పారు. కాగా కలెక్టర్ జోక్యంతోనైనా తన సమస్య పరిష్కారమవుతుందని లక్ష్మీరాజం ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

## నీ చెల్లి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పు.. మహేశ్ గౌడ్ సవాల్


**ఖమ్మం జిల్లా, ఏప్రిల్14:** బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత



చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. కాంగ్రెస్‌ది ప్రధాన పాత్ర..ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం ఈరోజు(మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, హాజరయ్యారు.

## పెరిగిన కార్ల వినియోగం.. ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రం

**హైదరాబాద్, ఏప్రిల్ 14:** భాగ్యనగరంలో వాహనాల వాడకం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఒకప్పుడు సామాన్యుడికి కారు అనేది ఓ కల అనే చెప్పుకోవాలి. ఇప్పుడా పరిస్థితి లేదు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కార్లను కొనుగోలు చేస్తున్నారు. ఆదాయం పెరగడం, సులభంగా బ్యాంక్ లోన్లు లభ్యం కావడం వంటి కారణాలతో సామాన్యుడు కూడా కారుకు సై అంటున్నాడు. ఫలితంగా నగరంలో ఎక్కడపడితే అక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ముఖ్యంగా ఐటీ హబ్‌లైన రాయదుర్గం, ఖాజాగూడ, బయోడైవర్సిటీ జంక్షన్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తెగ ఇబ్బందులు పడు



తున్నారు. రాయదుర్గంలో ట్రాఫిక్ జామ్... రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజాగూడ జంక్షన్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నుంచి బయోడైవర్సిటీ జంక్షన్ వరకు, గెలాక్సీ బై ఆరో కొనసాగుతోంది.

## 22 నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్:** ఆర్టీసీ బంద్ కు కౌంట్ డౌన్ మొదలైంది. ఈ నెల 22 నుంచి ఆర్టీసీ బస్సులు నిలిచి పోనున్నాయి. ఈ మేరకు ఆర్టీసీ కార్మిక సంఘాలు ప్రకటన చేసాయి. తమ డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని.. సమ్మె తప్పటం లేదని కార్మిక సంఘాలు ప్రకటించాయి. దీంతో, ప్రభుత్వం అప్రమత్తం అయింది. ఇదే అంశం పైన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్థరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపివేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. ఆర్టీసీ కార్మిక సంఘాల సమ్మె నిర్ణయం వేళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్టీసీ పరిరక్షణ - ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమ్మె ఆలోచన




వద్దని మంత్రి పొన్నం వినతిసమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు.

# నంద్యాల జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం : పదెకరాల్లో మొక్కజొన్న దగ్ధం



**నంద్యాల జిల్లా, ఏప్రిల్14 :** నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో విషాదం చోటు చేసుకుంది. కంబాలపల్లె గ్రామ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు పదెకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట పూర్తిగా కాలి బూడిదైంది. చేతికి వచ్చిన పంట కళ్లముందే అగ్నికి ఆహుతి కావడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.ప్రమాదం ఎలా జరిగిందంటే. .?స్థానికులు, అధికారుల సమా చారం ప్రకారం.. పొలంలో మొక్కజొన్న కోత పూర్తయిన తర్వాత కింద రాలిపోయిన కంకులను ఏరుకునేందుకు చంద్రకళ అనే మహి ళ ప్రయత్నించింది. ఈ క్రమంలో అడ్డ గా ఉన్న చొప్పను తొలగించడానికి ఆమె నిప్పం టించింది. అయితే, గాలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో మంటలు ఒక్కసారిగా అదుపు తప్పి పక్కనే ఉన్న పొలాలకు వేగంగా విస్తరి ంచాయి. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. దీనివల్ల పక్కనే ఉన్న మరిన్ని పొలాలకు మంటలు వ్యాపించకుండా నివారి ంచగలిగారు.ప్రభుత్వానికి విజ్ఞప్తి..అప్పులు చేసి సాగు చేసిన పంట కాలిపోవడంతో లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని రైతులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు.

# కసి, పట్టుదలతో ఎవరెస్ట్ శిఖరాలను అధిరోహించండి: మంత్రి లోకేశ్


**అమరావతి, ఏప్రిల్14 :** అమరావతి వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవ సరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నిం పేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవ రెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను ఆంధ్ర ప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు.దేశ చరిత్రలోనే మొద టిసారి..విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభు త్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఈ సాహస యాత్రకు సిద్ధం చేశామని తెలిపారు.పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చు: మంత్రి లోకేశ్మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. శారీరక వైకల్యం అనేది ఓ సవాలు మాత్ర మేనని, మనసులో కసి, పట్టుదల ఉంటే ఎం తటి కష్టమైన పనినైనా సాధించవచ్చని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ప్రపం ంచానికి కొత్త సందేశాన్ని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.నిరంతర తోడ్పాటు..ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను కేవలం ఒకసారి గుర్తించి వదిలేయడం కాకుండా, వారిని నిరంతరం ప్రోత్సహించే వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం విద్యా శాఖ మరిన్ని సాహసోపేతమైన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ బృందం



నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహి ంచడానికి బయలుదేరడం ఏపీకే గర్వకా రణ మని, వీరు తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని వెల్లడిం చారు.సమగ్రశిక్ష – వినూత్న ముంద డుగుసా ధారణంగా ఇలాంటి సాహస యాత్రలు క్రీడా కారులు లేదా అనుభవం ఉన్నవారు చేస్తారని కానీ, సమగ్రశిక్ష విభాగం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేయడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపి స్తోందని తెలిపారు. ఎవరెస్ట్ యాత్రకు వెళ్తున్న విద్యార్థుల బృందానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశం సలు అందుతున్నాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు

# మావిగన్ చర్చ వేళ సీఆర్డీఏ పరిధి పై కీలక నిర్ణయం

**అమరావతి:** ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం అమరావతి నిర్మాణాల వేగం పెంచింది. తాజాగా పార్లమెంట్ లో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును ఆమోదించారు. ఇక.. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్ అమరావతి స్థానంలో మావిగన్ పేరుతో కొత్త ప్రతిపాదన చేసారు. రాజకీయంగా ఈ ప్రతి పాదన పైన పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇక.. ఈ సమయంలోనే సీఆర్డీఏ పరిధిలోని ప్రాంతాల పైన కీలక నిర్ణయం తీసుకున్నారు.
రాజధాని ప్రాంతాభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రాంతాల పైన కీలక నిర్ణయం తీసుకు న్నారు. ఈ ప్రాంతాన్ని మరింత సమర్థవంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని




8 పరిపాలనా జోన్లుగా విభజించింది. మొత్తం 8,352.69 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతాన్ని భౌగోళిక పరిస్థితులు ఇంకా అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా వర్గీకరించారు. ఇందు లో భాగంగా రాజధాని అమరావతి నగరం – విజయవాడ నగరాలను సెంట్రల్ జోన్ పరిధి లోకి తీసుకువచ్చారు. సెంట్రల్ జోన్ : రాజధానికి గుండెకాయ వంటి ఈ జోన్‌లో ప్రధాన నగరాలు మరియు కీలక మండలాలు ఉన్నాయి. ఇందులో అమరావతి రాజధాని నగరం (217 చ.కి.మీ), విజయవాడ నగరం ఉంటాయి. వెస్ట్రన్ జోన్: రాజధానికి పశ్చిమ దిశలో ఉన్న కృష్ణా మరియు ఎన్.టీ.ఆర్ జిల్లాల సరిహద్దు ప్రాంతాలు ఇందులో ఉన్నాయి. నార్తర్న్ జోన్: ఉత్తర దిశలో ఉన్న మైలవరం, నూజివీడు వంటి ప్రాంతాలను ఈ జోన్ కిందకు చేర్చారు.జోన్ల పరిధి.. భవిష్యత్ ప్రణాళిక
ఇక, నార్త్ ఈస్ట్ జోన్ : గన్నవరం ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు ఈ జోన్ పరిధిలోకి వస్తా యి. కాగా.. ఈస్ట్రన్ జోన్: కృష్ణా జిల్లాలోని ప్రధాన వ్యవసాయ మరియు వాణిజ్య ప్రాంతాలు ఇందులో చేర్చారు. సౌత్ వెస్ట్ జోన్ : పల్నాడు మరియు గుంటూరు జిల్లాలకు చెందిన కీలక ప్రాంతాలు ఇందులో ఉన్నాయి. సదరన్ జోన్ : గుంటూరు నగరంతో సహా చుట్టుపక్కల ప్రాంతాలను ఈ జోన్‌గా పరిధి లో కి తీసుకొచ్చారు. సౌత్ ఈస్ట్ జోన్ : బాపట్ల మరియు గుంటూరు జిల్లాల పరిధి లోని డెల్టా ప్రాంతా లు ఇందులో ఉన్నాయి. కాగా.. సీఆర్డీఏ పరిధి 8,352.69 చదరపు కిలోమీటర్లు. అమరావతి నగరం 217 చదర పు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఈ జోన్ల విభజన గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, పల్నాడు మరియు బాపట్ల జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది. ఈ విభజన ద్వారా స్థానిక సమస్యల పరిష్కారం సులభతరం కావడమే కాకుండా, మౌలిక సదుపాయాల కల్పన మరియు పట్టణీకరణ చెబుతున్నారు.

# ఏపీలో ఇంటర్ ఫలితాల విడుదలపై బోర్డు తాజా నిర్ణయం, మార్కుల్లో ఈ సారి కొత్తగా

**అమరావతి:**ఏపీలో ఇంటర్ ఫలితాల ముహూర్తం ఖరారైంది. ఇప్పటికే తెలంగాణలో ఫలితాలను ప్రకటించారు. దీంతో, ఏపీలో ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థుల్లో ఫలితాల కోసం వేచి చూస్తున్నారు. ఇప్పటికే పరీక్షా పత్రాల మూల్యాంకనం పూర్తయింది. అనంతర ప్రక్రియ కూడా ఓ కొలిక్కి వచ్చింది. దీంతో ఫలితాలను విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రాసెస్ ఈనెల 16వ తేదీ నాటికి పూర్తి చేయనున్నారు. దీంతో.. ఫలితాల వెల్లడి ముహూర్తం పైన ప్రతిపాదనలు సిద్దం చేసారు.ఏపీలో ఇంటర్ ఫలితాల వెల్లడికి తేదీలు ఖరారు చేసారు. ఈ నెల 18 లేదా 19 తేదీల్లో ఫలితాల ను విడుదల చేసేందుకు ఇంటర్ బోర్డు కసరత్తు చేస్తోంది. మూల్యాంకనం ఇప్పటికే పూర్తి కాగా, అనంతర



ప్రక్రియ కూడా ఓ కొలిక్కి వచ్చింది. దీంతో ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ విద్యా సంవ త్సరం ను ంచి ఇంటర్మీడియట్‌లో ప్రవేశపెట్టిన కొత్త విధా నం ప్రకారం 1359 మంది మొదటి సంవ త్సరం విద్యార్థులు 'అదనపు సబ్జెక్టు' ఆప్షన్‌ను ఎంపిక చేసుకున్నారు. ఈ సబ్జెక్టు

# సాయిరెడ్డి సలహాపై స్పందించిన టీడీపీ.. బహిరంగ లేఖ..

**అమరావతి:** బెంగళూరు, హైదరాబాద్, చెన్నై నగరాలతో అమరావతి పోలుస్తూ.. హడావిడి పడకుండా అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు, ప్రభుత్వ ఉద్యోగుల భవనాలు నిర్మించి వదిలేయాలంటూ విజయసాయిరెడ్డి చంద్రబాబుకు ఇచ్చిన సల హాపై టీడీపీ స్పందించింది. హైదరాబాద్ ఉదా హరణను చూపుతూ విజయసాయిరెడ్డి వాద నకు కౌంటర్ గా టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఓ లేఖ రాశారు. ఇందులో ఆయన పలు కీలక విషయాల్ని ప్రస్తావించారు.అ య్యా విజయసాయి రెడ్డి గారూ.. బెం గళూరు, హైదరాబాద్, చెన్నై



వంటి నగరాలు శతాబ్దాలుగా అభివృద్ధి చెందినవి అనేది నిజమే అంటూ అంగీకరించిన బుద్దా వెంకన్న...కానీ అవి పెద్ద నగరాలుగా మారడానికి ఒక దశలో ప్రభుత్వాలు దూరదృష్టితో పెద్ద స్థాయిలో పెట్టుబడులు పెట్టిన విషయం కూడా గుర్తించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధి ఒక ముఖ్యమైన ఉదాహరణ అన్నారు. 400 సం వత్సరాలుగా కేవలం చారిత్రక నగరంగా ఉన్న హైద్రాబాద్ 26 సంవత్సరాల క్రితం ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో హైటెక్ సిటీకి పునాది పడిందన్నారు.ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాదు, అది ఐటీ రంగాన్ని ఆకర్షించడానికి చేసిన వ్యూహాత్మక నిర్ణయం అన్నారు. అదే 400 సంవత్సరాలుగా అక్కడ రూ.1 లక్ష లేని పలుకుతుందన్నారు.

# నరసాపురం, తిరుపతి, చర్లపల్లి ప్రయాణికులకు రైల్వే గుడ్ న్యూస్..

**అమరావతి:**వేసవి నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ఉక్కపోత, వేడి అంతకంతకూ పెరుగుతోంది. రైళ్లలో ప్రయాణాలు చేయాలంటేనే జనం భయప డుతున్నారు. దీనికి కారణం రైళ్లలో ప్రయా ణికుల రద్దీ. సెలవుల నేపథ్యంలో ప్రయాణాలు చేసే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్య ంలో దక్షిణ మధ్య రైల్వే ఇవాళ చర్లపల్లి తిరుపతినరసాపురం స్టేషన్ల మధ్య ప్రయాణాలు చేసే వారికి శుభవార్త చెప్పింది. కొన్ని ప్రత్యేక తేదీల్లో వీరి కోసం ప్రత్యేక రైళ్లను నడుపు తోంది.తిరుపతి నుంచి నరసాపురానికి ఈ నెల 19న ఆదివారం 07131 నంబర్ తో



ప్రత్యేక రైలును నడుపుతున్నారు. అలాగే నరసాపురం–తిరుపతి మధ్య ఈ నెల 20న సోమవారం 07132 నంబర్ తో మరో ప్రత్యేక రైలును నడుపుతున్నారు. వీటితో పాటు చర్లపల్లి నుంచి నరసాపురానికి ఈ నెల 18న 07233 నంబర్ తో ఓ ప్రత్యేక రైలు నడుపుతున్నారు. అలాగే నరసాపురం–చర్లపల్లి మధ్య ఈ నెల 19న 07234 నంబర్ తో మరో ప్రత్యేక రైలు నడుపుతున్నారు.ప్రయాణికుల రద్దీ తగ్గించడానికి ఈ ప్రత్యేక రైళ్లను నడుపు తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ నాలుగు రైళ్లను నరసాపురం నుంచి ఈ వారాంతంలో తిరుపతి దర్శనానికి వెళ్లి, తిరిగి వచ్చే భక్తులు, అలాగే హైదరాబాద్ కు వెళ్లి తిరిగి రావాలనుకునే వారి కోసం ప్రత్యేకంగా నడుపుతున్నారు.

# ఆర్టీసీ బస్సు ఛార్జీల్లో మార్పులు, కొత్త రేట్లు ఇలా..


**అమరావతి:**ఆర్టీసీ ప్రయాణీకులకు బిగ్ అప్డేట్. ఛార్జీల్లో సవరణలు చేస్తూ ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. రెండు రాష్ట్రాల బస్సుల్లో ఛార్జీలు ఒకేలా ఉండేలా ఏపీఎస్ఆర్టీసీ బస్సులతో సమానంగా టీజీఎస్ఆర్టీసీ బస్ ఛార్జీలను సవరించారు.ఈ మేరకు అధికారికంగా కొత్త రేట్లను ఖరారు చేసారు. ప్రయాణీకుల నుంచి వస్తున్న ఫిర్యాదులు.. బస్సుల ఆక్యుపెన్సీ పెంచుకునే క్రమంలో భాగంగా ఆర్టీసీ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారికంగా నిర్ణయాన్ని వెల్లడించారు.ఆర్టీసీ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీలో తిరిగే టీజీఎస్ఆర్టీసీ బస్సు ఛార్జీలను అధికారులు సవరించారు. ప్రస్తుతం ఏపీలో సర్వీసులు అందిస్తున్న తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లోని ఛార్జీలు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో కంటే ఎక్కువగా ఉన్నాయి. దూరాన్ని బట్టి రూ.20 నుంచి రూ.130 వరకు అధికంగా ఉన్నాయి. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీలు ఎక్కువగా ఉండటంతో వీటిని సవరించాలని




పలుమార్లు ప్రయాణికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రెండు రాష్ట్రాల బస్సుల్లో ఛార్జీలు ఒకేలా ఉండేలా ఏపీఎస్ఆర్టీసీ బస్సులతో సమానంగా టీజీఎస్ఆర్టీసీ బస్ ఛార్జీలను సవరించారు. ఈ నిర్ణయం ద్వారా ఆక్యుపెన్సీ రేషియో పెంచుకొనే విధంగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఒకే ప్రాంతంలో తిరిగిఏపీ, తెలం గాణ బస్సుల్లో ఛార్జీలు వేర్వేర్వుగా ఉండటం, టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఎక్కువగా ఉండటంతో అధికారులు సవరణలకు శ్రీకారం చుట్టారు. ప్రయాణీకుల డిమాండ్ మేరకు సవరణల ంతాజాగా ఛార్జీల్లో మార్పులు చేయటంతో ప్రయా ణీకుల నుంచి ఆదరణ పెరుగుతుందని అధికారు లు అంచనా వేస్తున్నారు. అటు ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ అధికారులు మరో కీలక ప్రకటన చేశారు. ఉచిత బస్సు ప్రయాణం అమలువుతున్న బస్సుల్లో వృద్దులు, దివ్యాంగులకు కేటాయించిన సీట్లను వారికే అప్పగించాలని, మహిళలు కూర్చోవద్దని అధికారులు ప్రత్యేకంగా సూచిస్తున్నారు. వారికి కేటాయించిన ప్రత్యేక సీట్లలో వారు మాత్రమే కూర్చునేలా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. కాగా, అన్ రిజర్వ్డ్ బస్సుల్లో వృద్దులు, దివ్యాంగులకు ప్రత్యేకంగా రెండు సీట్లు చొప్పున రిజర్వ్ చేసి ఉంటాయి. అయితే స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం అందిస్తోంది. దీని వల్ల బస్సులన్నీ రద్దీగా ఉంటున్నాయి. వృద్దులు, దివ్యాంగులకు రిజర్వ్ చేసిన సీట్లలో కూడా మహిళలే కూర్చుంటున్నారు.

# దర్శనం, టోకెన్ల జారీ, క్యూ లైన్లలో టీటీడీ కీలక మార్పులు- ఈ తేదీ నుంచి అమలు..

**తిరుమల:** తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. వేసవి వేళ భక్తుల రాక మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో, పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా టీటీడీ నిర్ణయాలు అమలు దిశగా కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీలో మార్పులు చేయనున్నారు. గతంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అమలు చేసిన విధానాన్ని అనుసరించా లని టీటీడీ భావిస్తోంది. అమలు ముహూర్తం ఖరారు చేసింది.వేసవిలో రద్దీ వేళ కొత్త నిర్ణయాల అమలుకు టీటీడీ సమాయత్తం అవుతోంది. మే 1 నుంచి వేసవి రద్దీ కారణంగా తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీలో మార్పులు చేయనుంది.. వేసవిలో ప్రోటోకాల్ వీఐపీలకు



మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తూ, సాధారణ భక్తులకు సర్వదర్శనం సమ యాన్ని పెంచేలా టీటీడీ యోచిస్తోంది. భక్తుల రద్దీని బట్టి క్యూలైన్లలో మార్పులు ఉంటాయి. టీటీడీ బోర్డు గత మూడేళ్ల గణాంకాలను పరిశీలించింది. మే, జూన్, జులై నెలల్లో ప్రతినెలా సుమారు 23 నుంచి 24 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటున్నట్టు గుర్తించారు. వీఐపీ దర్శనాల కోసం రోజు 2 నుంచి 3 గంటల సమయాన్ని కేటాయి ంచబడుతోంది. ఈ రెండు మూడు గంటల్లో సుమారు 3800 మంది మాత్రమే దర్శనం పొందుతున్నారు. అదే సమయాన్ని సామాన్య భక్తుల కోసం కేటాయిస్తే సుమారు 15 వేల మంది భక్తులు స్వామిని దర్శిం చుకునేందుకు అవకాశం ఉంటుం ది.తిరుమలలో రద్దీ వేళ కొత్త నిర్ణయాలుకాగా.. ప్రస్తుతం సర్వదర్శనం కోసం భక్తులు 22 నుంచి 23 గంటలపాటు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. దీనిని మార్చేందుకు గతంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అమలు చేసిన విధానాన్ని అనుసరించాలని టీటీడీ భావిస్తోంది. ఈ విధానంలో అన్ని కేటగిరీలు తాత్కాలికంగా పక్కనపెట్టి ఒకేవిధమైన అంచనా.

# రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్, పథకాలు ఇక నుంచి..

**అమరావతి:** రైతులకు బిగ్ అప్డేట్. ప్రభుత్వం రైతుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి రైతుల కు మద్దతుగా నిలుస్తూ.. సేవలు అం దిం చేందుకు నిర్ణయించింది. అందులో భాగంగా ప్రభుత్వం –తాజా గా ఏఐఎంఎస్–2.0 యాప్ తీసుకొచ్చింది. ప్రభుత్వ పథకాల నుంచి సాగు పద్దతుల వరకు ప్రతీది ఒకేచోట తెలుసు కోవచ్చు. ఒకే క్లిక్‌తో రైతులకు ఉపయోగపడే ప్రతీ సమాచారం అందించే విధంగా ఏర్పాటు చేసింది. దీని వినియోగం పైన రైతులకు శిక్షణ ఇస్తున్నారు.ఏపీ ప్రభుత్వం రైతుల కోసం కొత్త యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఏపీ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్ ద్వారా భవిష్యత్ సేవలను అందించనుంది. ఈ యాప్ ద్వారా రైతులు సమగ్ర సమాచారం మొత్తం ఒకేచోట తెలుసుకోవచ్చు. ప్రభుత్వ పథకాల నుంచి సాగు పద్దతుల వరకు ప్రతీది ఒకేచోట తెలుసుకోవచ్చు. ఒకే క్లిక్‌తో రైతులకు



ఉపయోగపడే ప్రతీ సమాచారం ఈజీగా యాక్సెస్ చేయవచ్చు. ఈ యాప్ గురించి వ్యవసాయ సిబ్బంది ప్రతీ రైతుకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ యాప్ అందుబాటులోకి రావటంతో ఇప్పటి వరకు రైతులు తమకు కావాల్సిన సమాచారం కోసం ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగాల్సి ఉండేది. ఇప్పుడు ఆ అవసరం లేదు. యాప్ ద్వారానే క్షణాల్లో తెలుసుకునే వెసులు బాటు కలుగుతంది. వ్యవసాయ సేవలను రైతులకు ఆన్ లైన్ ద్వారా అందించాలనే లక్ష్యంతో ఈ యాప్ తెచ్చినట్లు అధికారులు వెల్లడించారు. రైతులకు ఎప్పటికప్పుడు పూర్తి సమాచారంఈ యాప్ వినియోగం గురించి చాలామంది రైతులకు తెలియకపోవడంతో సేవలు వినియెాగించు కోలేకపోతున్నారు. దీంతో రైతుల ందరూ యాప్ డౌన్ లోడ్ చేసుకో వాల్సిందిగా ప్రభుత్వం మొబైల్ ఫోన్లకు మెస్సేజ్‌లు పంపుతుంది. ఈ యాప్ ద్వారా ఏ సమయంలో పంటలు వేస్తే మంచిదనే సలహాలు, సూచనలు అందిస్తున్నారు. స్థానిక వ్యవసాయ అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటు లో ఉంచారు. అదే విధంగా తెగుళ్ల నివారణ, మందులకు సంబంధించిన వివరాలు పొందు పర్చారు. ఇక.. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీల సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. అదే విధంగా అకాల వరదలు, వర్షాల సమయంలో పంట నష్టాన్ని అంచనా వేసే సదుపాయం ఈ యాప్ లో కల్పించారు. రైతులు తమ సమస్యలను యాప్ ద్వారా అధికారులకు ఫిర్యాదులు చేయవచ్చని వెల్లడించారు.

# గ్రామాల్లోకి కూడా "అన్నా క్యాంటీన్లు"..

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూటమి ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. కేవలం రూ.5కే రుచికరమైన బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ అందించే అన్న క్యాంటీన్లను విస్తరించాలని నిర్ణయి ంచింది. రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని క్యాంటీన్లను ఏర్పాటు చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మేరకు ఈ నెల 15న పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం లోని ధరణికోటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త అన్న క్యాంటీన్లను ప్రార భించనున్నారు. అంతే కాకుండా ప్రజలతో కలిసి సీఎం భోజనం కూడా చేయ న్నారు.కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పుర, నగరపాలక సంస్థల్లో ప్రస్తుతం 207 క్యాంటీన్లు పని చేస్తున్నాయి. ఇప్పుడు కొత్తగా మరో 62 క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకురానున్నారు. కొత్తగా అందుబాటులోకి రానున్న వాటితో కలిపి వీటి సంఖ్య 269కి పెరగనుందని అధికారులు వెల్లడించారు. భవిష్యత్తులో దశలవారీగా మరిన్ని క్యాంటీన్లను




ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈసారి అన్న క్యాంటీన్ల విస్తరణ గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించింది.ఇప్పటివరకు నగరాలు, పట్టణాల్లోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మాత్రమే ఉన్న క్యాంటీన్‌లు ఇప్పుడు మండల కేంద్రాలు, గ్రామాలకు కూడా అందు బాటులోకి వస్తాయి. తక్కువ ధరకే పౌష్టి కాహారం అందించడమే ఈ విస్తరణ ప్రధాన లక్ష్యంగా చెబుతున్నారు. గతంలో అన్న క్యాం టీన్ల ద్వారా 8.80 కోట్ల మంది లబ్ధి పొందగా.. గ్రామీణ ప్రాంతాల విస్తరణతో ఈ సంఖ్య పెరుగుతుందని అంచనా.

# ఐపీఎల్ యంగ్ ప్లేయర్ పై పాకిస్తాన్ బ్యాన్

ఐపీఎల్ 2026 రసవత్తరంగా సాగుతోంది. ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత విజయాన్ని అందుకుంది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో రాజస్థాన్ రాయల్స్ 57 పరుగుల తేడాతో చిత్తు చేసింది. అరంగేట్ర మ్యాచ్‌లోనే చెరో నాలుగు వికెట్లు పడగొట్టిన పేసర్లు సకిబ్ హుస్సేన్, ప్రఫుల్ హింగేల మ్యాజికల్ స్పెల్.. ఈ జట్టును పాయింట్ల పట్టికలో టాప్-4లోకి చేర్చింది. నేడు చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది కోల్ కత నైట్ రైడర్స్. చెన్నై చెపాక్ స్టేడియం దీనికి వేదిక.

ఈ పరిస్థితుల మధ్య కోల్ కత నైట్ రైడర్స్ యంగ్ ప్లేయర్ పై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తన కడుపుమంటను ప్రదర్శించింది. జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజారబానీపై రెండు సంవత్సరాల పాటు నిషేధం విధించింది. ఈ రెండేళ్లు పాకిస్తాన్ సూపర్ లీగ్ ఆడకుండా నిషేధించింది. పాకిస్తాన్ సూపర్ లీగ్ నుంచి అర్ధాంతరంగా వైదొలగడమే దీనికి కారణం. పీఎస్ఎల్ నుండి బయటికి వచ్చిన బ్లెస్సింగ్ ముజారబాని ఐపీఎల్ లో చేరాడు. కోల్ కత నైట్ రైడర్స్ తరఫున ఆడుతున్నాడు.ముజారబానిపై నిషేధాన్ని విధిస్తూ ఓ ప్రకటన జారీ చేసింది పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్. స్పష్టమైన ఆఫర్ అతనికి ఇచ్చామని, మధ్యలో టోర్నమెంట్ నుంచి నిష్క్రమించకూడదనే ప్రాథమిక నిబంధనలను అంగీకరించిన తర్వాత కూడా ముజారబాని వాటిని విస్మరించాడని, వేరే (ఐపీఎల్) కాంట్రాక్ట్




ను కుదుర్చుకున్నాడని పేర్కొంది. అందుకే పీఎస్ఎల్ ఆడకుండా రెండేళ్ల పాటు నిషేధాన్ని విధించినట్లు పీసీబీ వివరించింది.ముజారబానీ మొదట పీఎస్ఎల్ 2026లో ఆడేందుకు ఇస్లామాబాద్ యునైటెడ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. ఐపీఎల్ నుంచి ఆఫర్ రావడంతో దాన్ని వదులుకున్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ చేరాడు. బంగ్లాదేశ్ కు చెందిన పేస్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ కు బదులుగా బ్లెస్సింగ్ ముజారబానిని జట్టులోకి తీసుకుంది కేకేఆర్. ఈ ఐపీఎల్ సీజన్‌లో ముజారబానీ రెండు మ్యాచ్‌లలో నాలుగు వికెట్లు తీసి ఫర్వాలేదనిపించుకున్నాడు.

## బుడ్డోడి వికెట్ కోసం పెద్ద ప్లానే చేశా ముందే చెప్పి మరీ.. ప్రఫుల్ హింగే షాకింగ్..

ఐపీఎల్ టోర్నీలో భాగంగా నిన్న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం అందుకుంది. ఈ మ్యాచ్ కు ముందు వరుసగా నాలుగు మ్యాచ్ లల్లో భారీ ఇన్నింగ్స్, మెరుపులతో అదరగొడుతున్న రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ.. ఈ మ్యాచ్ లోనూ అదే జోరు కొనసాగిస్తాడని అంతా అనుకున్నారు. కానీ తొలి ఓవర్ లోనే రెండో బంతికి సన్ రైజర్స్ అరంగేట్ర బౌలర్ ప్రఫుల్ హింగే బౌలింగ్ లో డకౌటయ్యాడు. దీంతో ఉప్పల్ స్టేడియంలో ఫ్యాన్స్ సంతోషంలో మునిగిపోయారు. రాజస్థాన్ డకౌట్ షాక్ కు గురైంది.ఈ మ్యాచ్ తో ఐపీఎల్ లో అరంగేట్రం చేసిన సన్ రైజర్స్ పేసర్ ప్రఫుల్ హింగే .. ఇంత సునాయాసంగా వైభవ్ సూర్యవంశీ వికెట్ తీస్తాడని ఎవరూ ఊహించలేదు. ఇప్పటికే బుమ్రా సహా ప్రపంచ స్థాయి బౌలర్లందరినీ విచక్షణారహితంగా ఆడుకుంటున్న బుడ్డోడు.. ఈ మ్యాచ్ లో ప్రఫుల్ చేతికి చిక్కుతాడని, ఇలా తొలి ఓవర్లోనే డకౌట్ అవుతాడని ఎవరూ అనుకోలేదు. కానీ అద్భుతం




జరిగిపోయింది. దీనిపై మ్యాచ్ తర్వాత యువ పేసర్ ప్రఫుల్ హింగే స్పందించాడు. వైభవ్ వికెట్ ఆషామాషీగా వచ్చింది కాదని తేల్చేశాడు.ఈ మ్యాచ్‌కు చాలా ముందే తాను వైభవ్ సూర్యవంశీ వికెట్ కోసం ప్లాన్ వేసుకున్నానని ప్రఫుల్ హింగే వెల్లడించాడు. ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌ను బౌన్సర్‌తో అవుట్ చేయాలనేది తన ప్రణాళిక అన్నాడు. ఈ విషయం గురించి ముందుగానే కొందరికి చెప్పానని హింగే వెల్లడించాడు. అన్నింటికన్నా ఉత్తమమైనది తొలి వికెట్, సూర్యవంశీది. ఎందుకంటే అతను ఫామ్‌లో ఉన్నాడు. అతన్ని మొదటి బంతికే, బౌన్సర్‌తోనో లేదా చెప్పానన్నాడు.

## అత్యున్నత కేర్ ఎడ్జ్ ఈఎస్‌జీ రేటింగ్ గుర్తింపు




అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సస్టైనబిలిటీ రంగంలో కీలక మైలురాయిని చేరుకుంది. కేర్‌ఎడ్జ్-ఈఎస్‌జీ అందించిన రేటింగ్‌లలో 87.3 స్కోరుతో 'కేర్‌ఎడ్జ్-ఈఎస్‌జీ 1ం' గుర్తింపును సాధించింది. భారతీయ కంపెనీలలో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. ఈ రేటింగ్‌ను సెబీ-రిజిస్టర్డ్ ఈఎస్‌జీ రేటింగ్ ప్రొవైడర్ అయిన కేర్ ఈఎస్‌జీ రేటింగ్స్ లిమిటెడ్ కేటాయించింది.ఈ మూల్యాంకనం ప్రకారం, ఏజీఈఎల్ తన రంగంలోని ఇతర సంస్థల కంటే సస్టైనబిలిటీ పనితీరులో ఒక ప్రణాళికాత్మక నాయకత్వాన్ని ప్రదర్శించిందని స్పష్టమవుతోంది. సంస్థాగత పాలనా ప్రమాణాలు, వాతావరణ వ్యూహం, వనరుల నిర్వహణ, మరియు పారదర్శకతలో కంపెనీ పటిష్టమైన పనితీరును హైలైట్ చేయబడింది.

సమగ్రమైన ఈఎస్‌జీ సమీక్షలో పర్యావరణ, సామాజిక, మరియు పాలనా సంబంధిత నష్టాలు, అవకాశాలను వివరంగా పరిశీలించారు. వాతావరణ నష్టాల నిర్వహణ, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ, జీవవైవిధ్య పరిరక్షణ, మరియు పటిష్టమైన పాలనా విధానాలలో ఏజీఈఎల్ గుర్తింపు పొందింది. అంతేకాకుండా, సమర్థవంతమైన బోర్డు-స్థాయి పర్యవేక్షణ, పారదర్శకమైన వెల్లడి విధానాలు, మరియు పర్యావరణ, సామాజిక నష్టాలను నిర్వహించడానికి సంస్థాగత విధానాలతో కూడిన స్పష్టమైన విధానాలు సంస్థ బలాన్ని పెంచుతున్నాయి.ఈ గుర్తింపు అదానీ గ్రూప్ లోపల జరుగుతున్న విస్తృతమైన సస్టైనబిలిటీ మార్పును కూడా ప్రతిబింబిస్తుంది. పునరుత్పాదక శక్తి, నౌకాశ్రయాలు, లాజిస్టిక్స్, మరియు యుటిలిటీలు వంటి మౌలిక సదుపాయాల వ్యాపారాలలో ఈఎస్‌జీ సూత్రాలు మరింతగా అనుసంధానించబడుతున్నాయి. ఈ విధానం గ్రూప్ యొక్క పాలనా వ్యవస్థలు, రిస్క్ మేనేజ్‌మెంట్, మరియు దీర్ఘకాలిక మూలధన కేటాయింపులను ప్రభావితం చేస్తుంది.తాజా రేటింగ్ ఏజీఈఎల్ కు పెట్టుబడిదారులు, రుణదాతల మధ్య స్థానాన్ని మరింత మెరుగుపరుస్తుందని అంచనా. స్థిరమైన పనితీరు ఆర్థిక వనరులను పొందేందుకు కీలక అంశంగా మారిన ప్రస్తుత తరుణంలో ఇది మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. భవిష్యత్ లో చేపట్టబోయే పెద్ద ఎత్తున ఇస్తుంది.

# సరైనోళ్లు తగిలితే బుడ్డోడి డొల్లతనం బయటపడుతుంది

ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత విజయాన్ని అందుకుంది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో రాజస్థాన్ రాయల్స్ 57 పరుగుల తేడాతో చిత్తు చేసింది. అరంగేట్ర మ్యాచ్‌లోనే చెరో నాలుగు వికెట్లు పడగొట్టిన పేసర్లు సకిబ్ హుస్సేన్, ప్రఫుల్ హింగేల మ్యాజికల్ స్పెల్.. ఈ జట్టును పాయింట్ల పట్టికలో టాప్-4లోకి చేర్చింది. ఈ విజయంతో హెన్రిచ్ క్లాసెన్ ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్ లో మెరుపు ఇన్నింగ్ ఆడాడు క్లాసెన్. ఇన్నింగ్స్ తొలి బంతికే అభిషేక్ శర్మ అవుట్ అయినప్పటికీ ఏ మాత్రం బెదరలేదీ టీమ్. కెప్టెన్ ఇషాన్ కిషన్ ముందుండి నడిపించాడు. దూకుడుగా ఆడాడు. 30 బంతుల్లోనే అలవోకగా అర్థ సెంచరీ సాధించాడు. ట్రావిస్ హెడ్ 18 పరుగులకు ఔటైనా, కిషన్ తన ధాటిని కొనసాగించాడు. హెన్రిక్ క్లాసెన్ 40 పరుగులు చేశాడు. వీరిద్దరూ కలిసి 88 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 44 బంతుల్లో 91 పరుగులు చేసిన కిషన్ అద్భుత ఇన్నింగ్స్ జట్టుకు పటిష్టమైన పునాది వేసింది. ఆ తర్వాత నితీష్ కుమార్ రెడ్డి (13 బంతుల్లో 28), సలీల్ అరోరా (13 బంతుల్లో 24 నాటౌట్) చివరి ఓవర్లలో మెరుపులు మెరిపించడంతో సన్ రైజర్స్ హైదరాబాద్ 216




పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ రాయల్స్ ఆదిలోనే తడబడింది. అరంగేట్ర బౌలర్ ప్రఫుల్ హింగే చారిత్రాత్మకమైన మొదటి ఓవర్ లోనే వైభవ్ సూర్యవంశీ, జురెల్, ప్రిటోరియస్‌లను పెవిలియన్ చేర్చాడు. అనంతరం సకిబ్ హుస్సేన్ దెబ్బకు యశస్వి జైస్వాల్ అవుట్ కావడంతో ఆర్ఆర్ 9 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.డోనోవన్ ఫెరీరా (69), రవీంద్ర జడేజా (45) 118 పరుగుల భాగస్వామ్యంతో ప్రతిఘటించారు గానీ విజయాన్ని అందించలేకపోయారు. సకిబ్ హుస్సేన్ లోయర్ ఆర్డర్‌ను పడగొట్టాడు. లోయర్ ఆర్డర్ లో తుషార్ దేశ్ పాండే ఒక్కడే 25 పరుగులు చేశాడు. రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్ మొత్తం మీద ఫెరీరా, రవీంద్ర జడేజా, తుషార్ దేశ్ పాండే మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్ చేయగలిగారు. యశస్వి జైస్వాల్- 1, వైభవ్ సూర్యవంశీ- 0, జురెల్- 0, ప్రిటోరియస్- 0, రియాన్ పరాగ్- 4, జోఫ్రా అర్చర్- 2, రవి బిష్ణోయ్- 0, నాంద్రే బర్గర్- 3 (నాటౌట్) పరుగులు చేశారు.

హింగే (4/34), హుస్సేన్ (4/24) చెరో నాలుగు వికెట్లతో సన్ రైజర్స్ కు ఘన విజయాన్ని సాధించిపెట్టారు. ఈ ఇన్నింగ్ తో ఆరెంజ్ క్యాప్ రేసులో హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్.. వైభవ్ సూర్యవంశీని అధిగమించారు. మ్యాచ్ అనంతరం 224 పరుగులతో క్లాసెన్ ఆరెంజ్ క్యాప్‌ను కైవసం చేసుకున్నాడు. సూర్యవంశీ తన ఐపీఎల్ కెరీర్‌లో మొదటి గోల్డెన్ డక్ నమోదు చేయడంతో పరుగుల పట్టికలో పడిపోయినా, క్లాసెన్‌కు అతనికి మధ్య ఇంకా 24 పరుగుల తేడా ఉంది. పర్పుల్ క్యాప్ లో పెద్దగా మార్పులు లేవు. జోఫ్రా ఆర్చర్ ఎనిమిదో స్థానం నుండి నాలుగో స్థానానికి ఎగబాకాడు. టాప్-10లోని మిగిలిన బౌలర్లు తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.

# ఆరెంజ్ ఆర్మీకి గుడ్‌న్యూస్.. కమిన్స్ వచ్చేస్తున్నాడు..

పంతొమ్మిదో సీజన్‌లో రెండో విజయంలో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లే కాదు మేమూ జట్టును గెలిపించగలమని అరంగేట్రం మ్యాచ్‌లోనే కుర్రాళ్లు నిరూపించడంతో జోరు మీదున్న ఆరెంజ్ ఆర్మీకి మరో గుడ్‌న్యూస్. మాజీ కెప్టెన్, వెటరన్ పేసర్ ప్యాట్ కమిన్స్ త్వరలోనే స్క్వాడ్‌తో కలువనున్నాడు. ఫిట్‌నెస్ పరీక్షల అనంతరం నేరుగా భారత్‌కు వచ్చేయనున్నాడు ప్యాటీ.ఐపీఎల్ కోసం మార్చి 27న భారత్‌కు వచ్చేసిన కమిన్స్ అనుకోకుండా టోర్నీ మధ్యలోనే స్వదేశం వెళ్లాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలోనే ఉన్న ప్యాటీ.. బుధవారం ఫిట్‌నెస్ పరీక్షలకు హాజరు కానున్నాడు. ఒకవేళ ఫిట్‌నెస్ టెస్టులో గట్టెక్కితే అతడు మళ్లీ స్క్వాడ్‌లో చేరతాడాని సన్‌రైజర్స్ యాజమాన్యం ఆశలు పెట్టుకుంది.న్నీ అనుకున్నట్టు జరిగితే ఏప్రిల్ 17వ తేదీన కమిన్స్ హైదరాబాద్‌కు వస్తాడని క్రిక్‌బజ్ కథనం పేర్కొంది. మరుసటి రోజు ఉప్పల్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌కు ఈ వెటరన్ పేసర్ అందుబాటులో ఉండే అవకాశముంది. కుర్రాళ్లు ప్రఫుల్ హింగే, షకీబ్ హుస్సేన్‌లకు తోడు కమిన్స్ మైదానంలోకి దిగాడంటే ప్రత్యర్థులకు ఇక హడలే.అయితే.. ఐపీఎల్‌కు అనుమతిస్తే.. పని ఒత్తిడి కారణంగా ఫాస్ట్ బౌలర్లు గాయడపడతారనే భయంతో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడానికి క్రికెట్ ఆస్ట్రేలియా తెగ




ఆలోచిస్తుంది. ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడాల్సిన ప్రధాన పేసర్ మిచెల్ స్టార్క్‌కు ఇంకా ఎన్‌వోసీ ఇవ్వలేదు. యువ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్‌కు అనుమతిచ్చినా.. బౌలింగ్‌పై ఆంక్షలు విధించింది. ఆర్సీబీ శిబిరంలో హేజిల్‌వుడ్ ఆలస్యంగా జాయ్యమే.

## సన్‌రైజర్స్ స్క్వాడ్‌లో కొత్త పేసర్.. అరంగేట్రం ఆ మ్యాచ్‌తోనేనా..

పంతొమ్మిదో సీజన్‌లో మళ్లీ గెలుపు తోవ తొక్కిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కొత్త బౌలర్‌ను తీసుకుంది. ఐపీఎల్‌లో అరంగేట్రం కోసం ఎదురుచూస్తున్న శ్రీలంక పేసర్ దిల్షాన్ మధుషనక సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ ఒప్పందం కుదుర్చుకుంది. గాయంతో బాధ పడుతున్న బ్రాండన్ కార్సే స్థానంలో లంక స్పీడ్‌స్టర్ ఆరెంజ్ ఆర్మీ స్క్వాడ్‌లో చేరనున్నాడు. ఈ విషయాన్ని మంగళవారం ఎస్ఆర్‌హెచ్ ఎక్స్ వేదికగా వెల్లడించింది.ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ప్యాట్ కమిన్స్ సేవల్ని కోల్పోతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ దళాన్ని పటిష్టం చేసుకుంటోంది. ఆరంభ పోరుకు సిద్ధమవుతూ గాయపడిన బ్రాండన్ కార్సే స్థానంలో దిల్షాన్ మధుషనకను తీసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ కోసమని నెట్స్‌లో బ్యాటింగ్ సాధన చేస్తుండగా కార్సే చేతికి గాయమైంది. దాంతో, అతడు అప్పటి నుంచి జట్టుకు దూరంగా ఉంటున్నాడు.కార్సే గాయం నుంచి కోలుకుని, ఫిట్‌నెస్ సాధించేందుకు సమయం పట్టేలా ఉన్నందున అతడి స్థానాన్ని మధుషనతో భర్తీ చేసింది ఫ్రాంచైజీ. ఫిట్‌నెస్ పరీక్షలో గట్టెక్కి..




లంక బోర్డు ఎన్‌వోసీ ఇచ్చాక మధుషనక సన్‌రైజర్స్ స్క్వాడ్‌లో చేరనున్నాడు. ఈ సీజన్‌కుగానూ లంక పేసర్‌కు రూ.75 లక్షలు ముట్ట జెప్పనుంది.ఏప్రిల్ 18న చెన్నైతో రాజస్థాన్ రాయల్స్‌పై భారీ విజయంతో జోరు మీదున్న ఇషాన్ కిషన్ బృందం ఏప్రిల్ 18న చెన్నై సూపర్ కింగ్స్‌ను ఢీ కొట్టనుంది. ఉప్పల్ మైదానంలో అరంగేట్రం పేసర్లు ప్రఫుల్ హింగే(4-34), షకీబ్ హుస్సేన్(4-26)ల సంచలన బౌలింగ్ ప్రదర్శనతో టేబుల్ టాపర్‌ను చిత్తు చేసిన సన్‌రైజర్స్ అదే ఊపులో సీఎస్కేకు చెక్ పెట్టాలని భావిస్తోంది. బహుశా ఈ మ్యాచ్‌కు కమిన్స్ అందుబాటులో లేకుంటే మధుషనకను ఆడించే అవకాశముందని సమచారం.


## టాస్ గెలిచిన కోల్‌కతా.. చెన్నై గడ్డపై బోణీ కొట్టేనా..




ఐపీఎల్‌లో మరో ఆసక్తికర మ్యాచ్‌కు వేళైంది. వరస ఓటములతో సతమతమవుతున్న కోల్‌కతా నైట్ రైడర్స్(ఖఖ=)ను తొలి విజయంతో ఆత్మవిశ్వాసం కూడగట్టుకున్న చెన్నై సూపర్ కింగ్స్ ఢీ కొడుతోంది. చిదంబరం స్టేడియం వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లోనైనా గెలవాలనేకసితో ఉంది కోల్‌కతా. టాస్ గెలిచిన కెప్టెన్ అజింక్యా రహానే చెన్నైని బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు.తొలి విజయం కోసం నిరీక్షిస్తున్న కోల్‌కతా ఈ మ్యాచ్‌ల ఒక మార్పుతో ఆడుతోంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తుది జట్టులోకి వచ్చాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌పై విజయంతో బోణీ కొట్టిన చెన్నై ఏ మార్పులు లేకుండా బరిలోకి దిగుతోందని రుతురాజ్ గైక్వాడ్ తెలిపాడు. గత ఆరు మ్యాచుల్లో ఇరజట్లు మూడేసి విజయాలు సాధించాయి.కోల్‌కతా తుది జట్టు : అజింక్యా రహానే(కెప్టెన్), కామెరూన్ గ్రీన్, రఘువంశీ(వికెట్ కీపర్), రొవ్‌మన్ పావెల్, రింకూ సింగ్, సునీల్ నరైన్, రమన్‌దీప్ సింగ్, అనుకుల్ రాయ్, వరుణ్ చక్రవర్తి, వైభవ్ అరోరా, కార్తిక్ త్యాగి.ఇంప్యాక్ట్ సబ్స్ -- ఫిన్ అలెన్, మనీశ్ పాండే, తేజస్వీ దహియా, టిమ్ సీఫర్ట్, నవ్‌దీప్ సైనీ.

## రాజస్థాన్ మ్యాచ్ తెచ్చిన మార్పు ఇషాన్ కిషన్ కీలక నిర్ణయం..

నిన్న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన కీలకమైన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ అదరగొట్టింది. ఈ మ్యాచ్ కు ముందు ఐపీఎల్ 20 26 ఆడిన నాలుగు మ్యాచ్ లలో కేవలం ఒకటే గెలిచి మూడు మ్యాచ్ లు ఓడిపోయిన సన్ రైజర్స్ కు రాజస్థాన్ మ్యాచ్ ఎంతో కీలకంగా మారింది. ఇలాంటి సమయంలో ఇద్దరు యువ బౌలర్లను అరంగేట్రం చేయించడమే కాకుండా అనుకున్న ఫలితం కూడా రాబట్టుకొన్న కెప్టెన్ ఇషాన్ కిషన్ అదే సమయంలో మరో కీలక నిర్ణయం కూడా తీసుకున్నాడు.రాజస్థాన్ రాయల్స్‌పై .. సన్‌రైజర్స్ హైదరాబాద్ 57 పరుగుల భారీ విజయం సాధించిన అనంతరం, ఇషాన్ కిషన్ ఒక కీలకమైన వ్యూహాత్మక మార్పు గురించి సూచనప్రాయంగా చెప్పాడు. ఐపీఎల్ 2026లో కెప్టెన్సీపై మరింత దృష్టి పెట్టేందుకు వికెట్ కీపింగ్ బాధ్యతలను వదులుకోవచ్చని కిషన్ వెల్లడించాడు. ఐపీఎల్




ప్రారంభంలో ఎదురైన ఎదురుదెబ్బల తర్వాత, కిషన్ 44 బంతుల్లో మెరుపు వేగంతో 91 పరుగులు చేసి ముందుండి నడిపించడంతో, రా=ఎ 6 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించింది.ఈ నేపథ్యంలో బ్యాటింగ్ తో పాటు కెప్టెన్సీ, వికెట్ కీపింగ్ బాధ్యతల్ని భారంగా భావిస్తున్న ఇషాన్ కిషన్.. ఇందులో కీపింగ్ వదిలేయాలని భావిస్తున్నాడు. కేవలం తన బ్యాటింగ్ తో పాటు కెప్టెన్సీ బాధ్యతలు చూసుకుంటే మంచి ఫలితాలు రాబట్టవచ్చనే నిర్ణయానికి వచ్చాడు. అందుకే రాజస్తాన్ తో మ్యాచ్ లో కీపింగ్ నుంచి తప్పుకుని యువ కీపర్ సలీల్ అరోరాను నిలబెట్టాడు. ఈ ప్లాన్ వర్కవుట్ కావడంతో రాబోయే మ్యాచ్ లలోనూ కిషాన్ కీపింగ్ కు దూరంగా ఉండబోతున్నాడు. అందుకేవికెట్ కీపింగ్ బాధ్యతల నుండి తప్పుకోవాలనేది ముఖ్యమైన వ్యూహాత్మక నిర్ణయం అని తెలిపాడు.మైదానంలో సమన్వయం, అమలును మెరుగుపరచడమే ఈ నిర్ణయం లక్ష్యమని కిషన్ వెల్లడించాడు. కెప్టెన్‌గా, కొన్నిసార్లు సమన్వయ లోపం ఉందని భావించానని, కీపింగ్ చేస్తున్నప్పుడు జట్టు ప్రణాళికలపై బౌలర్లతో మాట్లాడేందుకు వీలు కావడం లేదన్నాడు. అక్కడే ఉండి, వారు ఏమి బౌలింగ్ చేయ బోతున్నారో చర్చించి, దానికి అనుగుణంగా ఫీల్డింగ్‌ను సెట్ చేయడం మంచిదన్నాడు.

# బ్రేకప్ వార్తల మధ్య మళ్లీ సినిమాల్లోకి నివేదా పేతురాజ్ రీఎంట్రీ .. వెల్‌కమ్ చెబుతున్న ఫ్యాన్స్



తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్ గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆమె మళ్లీ వార్తల్లో నిలవడం ఆసక్తికరంగా మారింది. ఇటీవల ఆమె వ్యక్తిగత జీవితం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త రాజ్‌హిత్ ఇబ్రాన్‌తో ఆమె నిశ్చితార్థం జరిగిందని గతంలో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఇద్దరూ కలిసి ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకోవడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. అయితే అనూహ్యంగా నివేదా తన సోషల్ మీడియా ఖాతా నుంచి ఆ ఫోటోలన్నింటినీ తొలగించడమే కాకుండా, అతడిని అన్‌ఫాలో చేయడం చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో రాజ్‌హిత్ మరో యువతితో నిశ్చితార్థం చేసుకున్నారనే వార్తలు వైరల్ కావడంతో, నివేదా పెళ్లి రద్దయ్యిందనే ప్రచారం బలపడింది. ఈ అంశంపై ఆమె అధికారికంగా స్పందించకపోయినా, నెటిజన్లు మాత్రం బ్రేకప్ జరిగిందని భావిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య నివేదా మళ్లీ తన సినీ కెరీర్‌పై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కాబోయే భర్త కోసం సినిమాలను పక్కన పెట్టిన ఆమె, ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. హీరోయిన్ పాత్రలతో పాటు, కీలకమైన సపోర్టింగ్ రోల్స్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. నటిగా వైవిధ్యమైన పాత్రలను ఎంచుకోవడంలో ఎప్పుడూ ముందుండే నివేదా, ఈసారి మరింత బలమైన కథలతో ప్రేక్షకుల ముందుకు రావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2017లో మెంటల్ మదిలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నివేదా, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత చిత్రలహరి, బ్రోచేవారెవరురా సినిమాలతో నటిగా తన ప్రతిభను చాటుకుంది. అలాగే అల వైకుంఠపురములోలో కీలక పాత్ర పోషించి మెప్పించిన ఆమె, రెడ్లో పోలీస్ ఆఫీసర్‌గా నటించి మరో కోణాన్ని చూపించింది. బ్లడీ మేరీలో టైటిల్ రోల్, దాస్ కా ధమ్కీలో నటనతో మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇటీవల జుజు5లో విడుదలైన 'పరువు' వెబ్ సిరీస్‌లో ఆమె నటనకు మంచి స్పందన లభించింది. కేవలం నటనలోనే కాకుండా, ప్రొఫెషనల్ కార్ రేసింగ్‌లో కూడా తన ప్రతిభను చూపించిన నివేదా, మల్టీ టాలెంటెడ్‌గా పేరు తెచ్చుకుంది. వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఒడిదుడుకులను పక్కన పెట్టి, మళ్లీ సినిమాల్లో బిజీ కావడానికి సిద్ధమవుతున్న నివేదా పేతురాజ్ సెకండ్ ఇన్నింగ్స్ ఎలా ఉండబోతుందో అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

# మాస్ , యాక్షన్ ఎలిమెంట్స్‌తో 'గాడ్స్ అండ్ సోల్జర్స్' ట్రైజర్



తమిళ, తెలుగు భాషల్లో వస్తోన్న చిత్రం 'గాడ్స్ అండ్ సోల్జర్స్'.ప్రముఖ దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మూవీ కమర్షియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఇప్పటికే ప్రిరీలీజ్ బజ్ తెచ్చుకుంది. గాడ్స్ అండ్ సోల్జర్స్ ట్రైజర్‌ను ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ హరీష్ శంకర్ తన సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్ ద్వారా విడుదల చేశారు.మాస్ అండ్ ఎమోషన్స్, యాక్షన్ అంశాలతో ఈ ట్రైసర్ అందర్ని ఆకట్టు కుంటోంది. ఈ సందర్భంగా దర్శకుడు విజయ్ మెల్టన్ మాట్లాడుతూ.. మా ట్రైజర్‌ను విడుదల చేసి మాకు ప్రోత్సాహం అందించిన దర్శకుడు హరీష్ శంకర్‌కు ధన్యవాదాలు. భారీ స్థాయిలో, భావోద్వేగాల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం, వాస్తవిక కథనంతో పాటు వాణిజ్య అంశాలను మేళవించిన సినిమాటిక్ అనుభూతిని ప్రేక్షకులకు అందించనుంది. ఈ చిత్రంలో మంచి టాలెంటెడ్ నటీనటులు సరికొత్త అవతారంలో కనిపంచబ తున్నార న్నారు.ఆరి అరుజునన్ తొలిసారి పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. రాజ్ తరుణ్ ఈ చిత్రంతో తమిళంలో అడుగుపెడుతున్నారు. భరత్ కీలక భావోద్వేగ పాత్రలో నటిస్తున్నారు. అమూ అభిరామి, కిశోర్ ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో కనిపించనున్నారు. సినిమా కోసం అందరూ శారీరకంగా, భావోద్వేగంగా కష్టపడ్డారు. ఇక ప్రత్యేక ఆకర్షణగా స్వతంత్ర సంగీత కళాకారుడు వేధన్ కూడా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. తన ప్రత్యేక గాత్రం, సామాజిక అంశాలపై ఆధారిత గీతాలతో యువతలో గుర్తింపు పొందిన వేధన్ పాల్గొనడం ద్వారా చిత్రానికి సాంస్కృతిక, సంగీత పరమైన ప్రత్యేకత కలగనుంది.విభిన్న ప్రదేశాల్లో విస్తృతంగా షూటింగ్ జరుపుకుంది. ప్రస్తుతం చిత్రబృందం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమైంది. రఫ్ నోట్ ప్రొడక్షన్ నిర్మిస్తున్న ఈ చిత్రం యాక్షన్,రూపొందుతోంది' అన్నారు.

# విజయవాడ కేంద్రంగా పవన్ సురేందర్ రెడ్డి ప్రాజెక్ట్.. వేగంగా సాగుతున్న ప్రీ-ప్రొడక్షన్ పనులు




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకవైపు రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే, మరోవైపు వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. గతంలో 'ఓజీ', 'ఉస్తాద్ భగత్‌సింగ్' వంటి సినిమాలతో మంచి విజయాలను అందుకున్న ఆయన, ఇప్పుడు తన తదుపరి ప్రాజెక్ట్‌ల విషయంలో మరింత జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు.ఇప్పటికే స్టైలిష్ మేకర్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో ఒక భారీ ప్రాజెక్ట్‌కు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ కాంబినేషన్ ప్రకటించినప్పటి నుంచే అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించిన పనులను సురేందర్ రెడ్డి వేగవంతం చేశారు. సాధారణంగా టాలీవుడ్ సినిమా పనులు హైదరాబాద్‌లోనే జరు గుతాయి. కానీ ఈసారి ప్రత్యేకంగా విజయవాడలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ఆసక్తికరంగా మారింది.పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాధ్యతల కారణంగా ఎక్కువగా విజయవాడలోనే ఉంటుండటంతో, స్క్రిప్ట్ చర్చలు మరియు ప్రీ-ప్రొడక్షన్ పనుల కోసం ఈ నగరాన్ని కేంద్రంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. పవన్‌ను పూర్తిగా మెప్పించేలా పక్కా కమర్షియల్ కథను సిద్ధం చేయడంలో దర్శకుడు నిమగ్నమై ఉన్నారు. సురేందర్ రెడ్డి గతంలో 'అతనొక్కడే', 'కిక్', 'రేసు గుర్రం' వంటి కమర్షియల్ హిట్లతో తనదైన ముద్ర వేసుకున్నారు. అలాగే 'సైరా నరసింహారెడ్డి' వంటి భారీ పీరియాడిక్ సినిమాను తెరకెక్కించిన అనుభవం కూడా ఆయనకుంది. 'ఏజెంట్' సినిమా ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, ఈసారి పవన్ కళ్యాణ్‌తో కలిసి మళ్లీ బలంగా రీ-ఎంట్రీ ఇవ్వాలని ఆయన భావిస్తున్నారు.ఇక పవన్ కళ్యాణ్ విషయానికి వస్తే, కథ విషయంలో ఎలాంటి రాజీ పడరనే పేరు ఉంది. అందుకే ఈ సినిమాలో ప్రతి సన్నివేశాన్ని ఆసక్తికరంగా, స్టైలిష్‌గా డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. పవన్ ఇమేజ్‌కు తగ్గట్టుగా యాక్షన్, మాస్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం రూపొందనుంది. పవర్ స్టార్ అభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వింటేజ్ ఎనర్జీ, స్టైలిష్ లుక్‌ను ఈ సినిమాలో చూపించే ప్రయత్నం జరుగుతోందని ఫిల్మ్ వర్గాలు చెబుతున్నాయి. రాజకీయాలు, సినిమాలను బ్యాలెన్స్ చేస్తూ పవన్ కళ్యాణ్ ఈ ప్రాజెక్ట్‌ను ఎప్పుడు సెట్స్‌పైకి తీసుకెళ్తారో అన్న ఆసక్తి నెలకొంది. విజయవాడ కేంద్రంగా జరుగుతున్న ఈ ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాక ఈ భారీ ప్రాజెక్ట్‌పై మరిన్ని క్రేజీ అప్‌డేట్స్ వచ్చే అవకాశం ఉంది.

# విజయ్‌కు తన పెళ్లి ఫోటోనే గిఫ్ట్‌గా ఇచ్చిన అభిమాని..



కోలీవుడ్ స్టార్ నటుడు, తమిళగ వెట్రి కళగం (ఎఖ) అధినేత దళపతి విజయ్ తన భార్య సంగీతతో విడాకులు తీసుకోబోతున్నారనే వార్తలు గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ వివాదం ఒకవైపు కోర్టులో నడుస్తుండగా.. ప్రస్తుతం తమిళనాడు ఎలక్షన్ బిజీలో ఉన్నాడు విజయ్. ఈ క్రమంలోనే ఒక ఊరిలో రోడ్ షోలో పాల్గొనగా.. విజయ్‌ను కలిసిన ఒక అభిమాని ఆయనకు ఏకంగా తన వివాహానికి సంబంధించిన పాత ఫోటోను బహు మతిగా ఇవ్వడం, దానికి విజయ్ స్పందించిన తీరు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. విడాకుల వ్యవహారం నడుస్తున్న తరుణంలో ఈ పెళ్లి ఫోటోను చూసిన విజయ్ ఏమాత్రం కోపగించుకోకుండా, చాలా సున్నితంగా దానిని అందుకుని చిరునవ్వుతో ఆ అభిమానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ ఫోటోను చూస్తున్నప్పుడు విజయ్ ముఖంలో కనిపించిన చిన్నపాటి విషాదం మరియు భావోద్వేగం అక్కడున్న వారిని కదిలించగా, దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది.మరోవైపు విజయ్ భార్య సంగీత ఇప్పటికే విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారని, సుమారు రూ. 250 కోట్ల భరణం విషయంలో చర్చలు జరుగుతున్నాయని ప్రచారం సాగు తోంది. ఒక స్టార్ హీరోయిన్‌తో ఏర్పడిన సాన్నిహిత్యమే వీరిద్దరి మధ్య మనస్పర్థలకు కారణమని పుకార్లు వస్తున్నప్పటికీ, విజయ్ స్పందించలేదు.

# 'డెకాయిట్' మూవీపై రామ్ చరణ్ ప్రశంసల జల్లు.. అడివి శేష్ నటన అద్భుతమంటూ ట్వీట్




అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన మోస్ట్ అవేటెడ్ మూవీ 'డెకాయిట్' పై మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రశంసల జల్లు కురిపించారు. తాజాగా ఈ సినిమాను వీక్షించిన ఆయన, సోషల్ మీడియా వేదికగా తన రివ్యూను పంచుకుంటూ చిత్ర బృందాన్ని అభినందించారు. హరి పాత్రలో అడివి శేష్ అద్భుతమైన నటనను కనబరిచారని, ఆయన పెర్ఫార్మెన్స్ ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని చరణ్ కొనియాడారు. అలాగే మృణాల్ ఠాకూర్ తన నటనతో పాత్రకు ప్రాణం పోశారని, ఈ సినిమాలో ఆమె నటన ఎంతో లోతుగా ఉందంటూ మెచ్చు కున్నారు. బాలీవుడ్ దిగ్గజ దర్శకుడు అనురాగ్ కశ్యప్‌తో పాటు ఇతర నటీనటులందరూ తమ ప్రదర్శనతో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారని ఆయన పేర్కొనా రు. ముఖ్యంగా అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమా ణాలతో, రాజీ పడకుండా నిర్మించిన తీరును చరణ్ ప్రత్యేకంగా అభినం దిం చారు. సాంకేతికంగా సినిమా ఎంతో రిచ్‌గా ఉందని, టీమ్ మొ త్తం పడ్డ కష్టానికి తగిన ఫలితం దక్కిందని ఆయన తెలిపారు. రామ్ చరణ్ స్వయంగా సినిమాను మెచ్చుకుంటూ పోస్ట్ చేయడంతో 'డెకాయిట్' పై ప్రేక్షకుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. వరుస విజయాలతో దూసు కుపో తున్న అడివి శేష్ ఖాతాలో ఈ చిత్రం మరో భారీ విజయంగా నిలుస్తుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం ఈ మెగా ప్రశంసలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.

# 'డ్రాగన్' కోసం ఆలియా.. ప్రశాంత్ నీల్ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ



జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక శక్తివంతమైన కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన '===' చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అంబేద్కర్ జయంతి వేళ దియా మీర్జా ఎమోషనల్ పోస్ట్.. అటవీ చట్టాలపై ఆందోళన



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బాలీవుడ్ నటి, పర్యావరణ కార్యకర్త దియా మీర్జా సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగపూరితమైన వీడి యోను పంచుకున్నారు. ఈ వీడి యోలో బాబాసాహెబ్ ఆశయాలను స్మరించుకుంటూనే దేశ పర్యావరణ భవిష్యత్తుపై తన ఆందోళనను వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమలులోకి వస్తున్న అటవీ చట్ట సవరణలు ప్రకృతికి ఏ విధంగా ముప్పుగా మారతాయో ఈ సందర్భంగా ఆమె వివరించారు. ముఖ్యంగా 2023 అటవీ చట్ట సవరణల వల్ల 'డీమ్డ్ ఫారెస్ట్'లకు రక్షణ కరువవుతుందని, పారిశ్రామిక ప్రయోజనాల కోసం పర్యావరణ క్లియరెన్సులను పక్కన పెట్టడం వల్ల భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆమె ఆవేదన చెందారు.ఈ కొత్త చట్టాల వల్ల భారతదేశంలోని సుమారు 20 శాతం నుంచి 25 శాతం అటవీ విస్తీర్ణం వాణిజ్య అవసరాల కోసం వినియోగించబడి, పర్యావరణ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు చేశారు.

# పూజా, మృణాల్‌లతో వరుణ్ ధావన్ రొమాన్స్.. 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' ఫస్ట్ లుక్ విడుదల




బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ మరియు పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ బాలీవుడ్ చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' ఈసినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని తెలుస్తుంది. లెజెండరీ దర్శకుడు డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 46వ చిత్రమిది. ఆయన తన కుమారుడు వరుణ్ ధావన్‌తో కలిసి మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. టిప్స్ ఫిలిమ్స్ అధినేత రమేష్ తౌరానీ, మాక్సిమిలియన్ ఫిలిమ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా..

# అనుకున్న తేదీకే 'టాక్సిక్'.. పుకార్లను నమ్మవద్దన్న మేకర్స్



కన్నడ స్టార్ నటుడు యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమా విడుదల వాయిదా పడిందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే ఈ వార్తలపై చిత్ర బృందం తాజాగా స్పందిస్తూ క్లారిటీనిచ్చింది. ఈ సినిమాను అనుకున్న తేదీ ప్రకారమే జూన్ 4 వరల్డ్ వైడ్‌గా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. తొలుత ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్‌లో విడుదల చేయాలని భావించినప్పటికీ ఇరాన్ -అమెరికా వార్ నేపథ్యంలో వాయిదా వేసుకుంది.ప్రస్తుతం యశ్ ఈ సినిమా ప్రమోషన్ల కోసం అమెరికాలోని లాస్ వెగాస్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'సినీమాకాన్' వేడుకలో పాల్గొంటున్నారు. దీనిని కేవలం పాన్-ఇండియా స్థాయిలోనే కాకుండా గ్లోబల్ మార్కెట్‌లోనూ భారీగా విడుదల చేసేందుకు టీమ్ ప్లాన్ చేస్తోంది. 1940 నుండి 1970 మధ్య కాలంలో గోవా గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో నయనతార, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషీ వంటి అగ్ర తారలు నటిస్తున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567